# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | బుధవారం, 21 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 227 | పేజీలు 10 | వెల : 6/-


## బీఆర్ఎస్, కాంగ్రెస్.. మోసకారి పార్టీలు

**రాష్ట్రంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం వికసిస్తుంది.. 10 ఎంపీ సీట్లు గెలుస్తుంది**

**యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వా లన్ని స్కాంలమయం**

**అబద్దాల గ్యారెంటీ హామీలతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో మనుగడ సాధించదు**

**తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితేనే అభివృద్ధి సాధ్యం**

**దేశ ప్రజల వికాసం కోరే దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏ**

**డాక్టర్ ప్రమోద్ సావంత్ గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ హాయంలో జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో కమలం వికసిస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు పది పార్లమెంట్ సీట్లను గెలిపించి ఇస్తారన్న నమ్మకం తనకుందని గోవా రాష్ట్రం ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్

మిగతా 9లో..

## ఆర్ఆర్ఆర్‌కు పచ్చజెండా..

**భూసేకరణ, విధాన ప్రక్రియలు వేగవంతం**

**యుటిలిటీస్ తరలింపు భారం భరిస్తామన్న కేంద్ర మంత్రి**

**హైదరాబాద్-విజయవాడ ఆరు లైన్లు, హైదరాబాద్-కల్వకుర్తి నాలుగు లైన్లకు అనుమతి కి రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి**

**జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల భేటీ**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం(చౌటుప్పల్-ఆమన్‌గల్-షాద్‌నగర్-సంగారెడ్డి- 182 కిలోమీటర్లు) జాతీయ రహదారికి అడ్డంకులు తొలగిపోయాయి. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగాన్ని ఇప్పటికే జాతీయ రహదారిగా ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్‌గడ్కరీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రహదారులు, ఫ్లై ఓవర్‌లు, రీజనల్ రింగ్ రోడ్డుతో సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులపై గడ్కరీతో సీఎం చర్చించారు. ఆ మేరకు ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించేందుకు కేంద్ర మంత్రి అంగీకరించారు. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు కోరాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులను గడ్కరీ ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ అంశంతో పాటు తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణకు అనుమతి, పలు ముఖ్యమైన రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మిగతా 9లో..










## జంపన్న వాగులో జల ప్రవాహం..







**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

మేడారం మహా జాతరకు వచ్చే భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు జంపన్న వాగులో జల ప్రవాహం మొదలైంది. కోటికి పైగా జాతరకు వస్తారని అధికార యంత్రాంగం అంచనా వేసింది. వచ్చిన వారంతా ముందుగా ఇక్కడ స్నానాలు చేసి తర్వాత వన:దేవతల దర్శనానికి వెళ్తారు. కాకతీయుల కాలం నుంచి జంపన్న వాగులోకి లక్నవరం సరస్సు నుంచి జలాలు వదలడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 17న సరస్సు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. దీనితో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## చెరువులను ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి



**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి**

చెరువులు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నిజాం చెరువు, గోపాలపురం, బంధం చెరువు, కంబాల చెరువులను అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో , డేవిడ్, నీటిపారుదల, మున్సిపాలిటీ, రెవిన్యూ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సందర్శించి పర్యవేక్షించారు. గోపాలపురం వద్ద కలెక్టర్ గృహ నివాసితుల తో మాట్లాడారు.

కంబాలపల్లి, బంధం చెరువు లకు ఎఫ్.టి.ఎల్. ఫిక్స్ చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ .. చెరువులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకో వాలని, నిజం చెరువు కు ఎఫ్.టి.ఎల్. ఫిక్స్ చేయాలని నీటి పారుదల, రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట నీటిపారుదల శాఖ అధికారి సమ్మిరెడ్డి, ఏ.డి.సర్వేయర్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ నర్సింహ మూర్తి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, మున్సిపల్ డీఈ. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి

**సమస్యల పరిష్కారానికై పోరాడుదాం.**

**జిల్లా అధ్యక్షులు - ఎలమంచిలి వెంకటేశ్వరరావు**

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**



ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని, పని చేసే కార్యకర్తలే బిజెపి పార్టీకి ఎంతో బలమని మానుకోట జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం చిన్నగూడూరు మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం బిజెపి మండల అధ్యక్షులు బోయినీ యకన్న ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలమంచిలి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏ పథకాలు తీసుకువచ్చిన ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలన్నారు. అంతేకాకుండా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మానుకోటలో బిజెపి సత్తా చాటాలని ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. చిన్నగూడూరు మండల కేంద్రంలో డబుల్ బెడ్రూంలు బాధితులకు న్యాయం చేసే విధంగా కార్యాచరణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి గానగని వేణు, జిల్లా నాయకులు నవీన్, గిరిజన మోర్చా జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మణ్ నాయక్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, గిరిజన మోర్చ అధ్యక్షుడు బాలు నాయక్, మండల నాయకులు ఈశ్వరరావు, నరసింహుల పేట మాజీ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత...

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**





అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను మంగళవారం పట్టుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్సై నాగనాథ్ తెలిపారు.బోధన్ మండలం మంజీరా పరివాహక ప్రాంతం కండ్గావ్,సిద్దాపూర్ గ్రామల నుండి బోధన్ వైపుగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీస్ సిబ్బంది దాడిచేసి పట్టుకున్నట్లు ఎస్సై నాగ్ నాథ్ తెలిపారు. వాహనాలను రూరల్ స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక, మొరం తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై నాగనాథ్ హెచ్చరించారు.

## జనవిజ్ఞానవేదిక జిల్లా కమిటి ఆధ్వర్యంలో మండలస్థాయి ఉపన్యాస పోటీలు

**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**

జనవిజ్ఞాన వేదిక జిల్లకమిటి ఆధ్వర్యములో మాక్లూర్ మండల స్థాయి ఉపన్యాసపోటీలు,ఈ నెల 23 శుక్రవారం, మాక్లూర్ మండల మానిక్ బండార్ జిల్లాపరిషద్ ఉన్నత పాఠశాలో నిర్వహిస్తున్నట్లు, జనవిజ్ఞాన వేదిక జిల్ల అధ్యక్షులు కోయెడి నర్సింలు, మాక్లూర్ మండల కన్వీనర్ బోడ ప్రమోద్ తెలిపారు.సర్ సి,వి,రామన్ (భారతీయ శాస్త్రవేత్త) జన్మదినన్ని పురస్కరించుకొని, ప్రతి సంవత్సరం లాగే, ఫిబ్రవరి 28 జరిపే జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా, జెవివి ఆధ్వర్యములో 8,9, 10వ తరగతి విద్యార్థులు,నాకు నచ్చిన సైటిస్ట్, జీవపరిణామ క్రమం, శాస్త్రీయ ఆలోచన విద్యార్థుల పాత్ర, అలాగే మానవ పరిణామం, అనే అంశాలపై ఉపన్యాస పోటీలు ఉంటాని, దీనిలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహమతులు యుంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా మండల ఎం ఈ ఒ రాజా గంగ రెడ్డి, ఎస్ ఐ సుదీర్‌రావు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నర్రా రామారావులు విచేయనున్నారని, వారి చేతులమీదుగా బహుమతులు అందజేరిస్తారని, మండలములోని అన్ని పాఠశాలల ప్రధాపాధ్యాయులు ముగ్గరు విద్యార్థులను పోటీకి పంపాలని, జనవిజ్ఞానవేదిక కమిటి జిల్ల అధ్యక్షులు నర్సింలు, మండల కన్వీనర్ ప్రమోద్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత...

**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**



సాలూర మండల కేంద్రానికి చెందిన కూనింటి తుకారాం గత సంవత్సరం నవంబర్ నెలలో అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. అతనికి బీఆర్ఎస్ పార్టీ 30 రూపాయల సభ్యత్వం ఉన్నందున 2లక్షల ఇన్సూరెన్సు చెక్కును బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, బోధన్ మండలం రైసస మాజీ అధ్యక్షుడు బుద్దె రాజేశ్వర్ చేతుల మీదుగా మంగళవారం మృతుడు తుకారాం భార్య కూనింటి సావిత్రికి అందజేశారు. ఈ సందర్భంగా భాధిత కుటుంబ సభ్యులు ఇన్సూరెన్సు ఇప్పించేందుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమిర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎంపీపీ బుద్దెసావిత్రి రాజేశ్వర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా బుద్దె రాజేశ్వర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్త ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబ సభ్యులు ఇబ్బందిపడోద్దనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్సు చెల్లించి ఆదుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్బంగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ చైర్మన్ శివ కాంత్ పటేల్, హనుమాన్ మందిరం చైర్మన్ ఎల్మ దత్తు, గ్రామ పెద్దలు వెంకట్ పటేల్, బచ్చు రాజు, సరిడే యాదు, కందిమల్ గంగారాం, సాకలి నర్సిములు, సాకాలి రాములు తదితరులున్నారు.



# తెలంగాణా టు కాకినాడ పోర్ట్...!

- జిల్లా సరిహద్దులు దాటుతున్న పేదోడి రేషన్ బియ్యం..!
- నిఘా లోపం కారణంగా భారీగా చిన్న గూడూరు మండలంలో డంప్ చేసి రహస్యంగా తరలింపు..?
- తతంగం అంతా వారి కనుసన్నల్లోనే అంటూ గుసగుసలు..!
- మామూళ్ల మత్తులో పరిబ్రమిస్తున్న సంభంధిత శాఖలు....?
- చిన్నగూడూరు వయా జంగిలిగొండ క్రాస్ రోడ్ నుంచి ఖమ్మం టు కాకినాడ పోర్ట్ వరకు రాచ మర్యాదలతో తరలింపు
- పరిసర కోళ్ల ఫామ్ యజమానులతోనూ అక్రమార్కులు మిలాఖత్...?
- అక్రమ దారిన లక్షలు గడిస్తున్న అక్రమార్కులు..?
- అక్రమార్కులతో రహస్య సమావేశాలు, సంప్రదింపులు, మేమున్నామంటూ భరోసా..!






టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వాలు నిరుపేదలకు ఉచితంగా అందించే రేషన్ బియ్యాన్ని అక్తమార్కులు పందికొక్కుల్లా మేస్తున్నారని చిన్న గూడూరు మండలంలో ప్రజలు బాహాటంగానే చర్చించు కుంటున్నారు. చిన్న గూడూరు నుంచి నేరుగా కాకినాడ చేరవేసే వ్యాపారులకు చిన్న గూడూరు మండలం అడ్డాగా మారిందని వినికిడి,కొందరు అవినీతి మరక పడిన కింది స్థాయి అమాత్యులు అక్రమ వ్యాపారులతో రహస్య సమావేశాలు ఏర్పాటు చేసి మీకు మేమున్నామంటూ భరోసా ఇస్తున్నారని అందుకే అక్రమార్కులు పలు ప్రాంతాల నుంచి చిన్న గూడూరు మండలంలో డంపులు ఏర్పాటు చేసుకుని తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా విస్తరిస్తున్నారని స్థానిక ప్రజల ఆరోపణ,మండలంలో కింది స్థాయి అమాత్యుల అండ దండలు మెండుగా ఉండటంతో ఇప్పటి వరకు పీడీఎస్ వ్యాపారులు ఒక్కసారైనా మండలంలో పట్టు పడక పోవటం వారి గురు భక్తికి నిదర్శనం, అంతే కాకుండా అక్రమార్కులు ప్రజల దగ్గర నుండి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసే వారు కొందరైతే,మరికొందరు నేరుగా రేషన్ డీలర్లతో కుమ్మక్కై,సిండికేట్‌గా ఏర్పడి రాత్రి వేళలో లారీలు,మినీవ్యాన్‌లు, ఆటో ట్రాలీలలో జిల్లా సరిహద్దు దాటించి ఇతర ప్రాంతానికి రహస్యంగా తరలిస్తూ రూ.లక్షలు ఆర్జిస్తున్నట్లు తెలుస్తోంది. చాలాకాలంగా చిన్న గూడూరు మండలంలో ఈ రేషన్ బియ్యం దందా యధేచ్చగా జరుగు తున్నా అక్రమార్కులను అరికట్టాల్సిన సంబంధిత యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. మండలంలో తనిఖీలు నిర్వహించినా ఫలితం లేకుండా పోయిందని.రేషన్ బియ్యం దందా చేసే ముఠా సభ్యులు బియ్యం లారీకి అర కిలోమీటర్ ముందు, వెనకా, ఇతర వాహనాల్లో ప్రయాణిస్తూ పోలీసుల కళ్లుగప్పి చాకచక్యంగా అక్రమ రవాణా చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా అధికార యంత్రాంగం పటిష్ట నిఘా ఏర్పాటు చేసి అక్రమార్కులకు కళ్లెం వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్రముఖ్యమంత్రి, మంత్రులకు పాలాభిషేకం.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల బీసీ అధ్యక్షులు బాస్కర్ ఆధ్వర్యములో,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపాముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్,అలాగే ఎం ఎల్ సి మహేష్ గౌడ్, ఆర్మూర్ నియోజక వర్గం ఇంచార్జ్ పి వినయ్ రెడ్డి,చిత్రపటాలకు మాక్లూర్ మండల కార్యాలయం ఆవరణలో పాలాభిషేకం చేశారు.శాసనసభలో బి సి సమగ్రకులగనణ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదం పొందడముతో,పాలభిషేకం చేశారు.ఈ సందర్భముగా ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణా రాష్టం లో 60 % ఉన్న బీసీ లు కాంగ్రెస్ పార్టీకి అండగాయుంటామని అన్నారు అసెబ్లీ ఎన్నికలలో మండల బీసీ లు మొత్తం ఓట్లు వేసి అధికారం తెచ్చినట్లు,లోక్ సభ ఎన్నికల్లో 17 స్థానాలు గెలిసేవిధంగా ప్రయత్నమిస్తామని అన్నారు.అలాగే ఇది చారిత్రాత్మక నిర్ణయమని, బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తనప్రేమను చాటుకుందని అన్నారు.మండల బీసీ ల తరపున రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమములో ఈయనతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, మాక్లూర్ ప్రాథమిక వ్యవసాయ ఇంచార్జ్ అధ్యక్షులు బూరోళ్ల అశోక్,మాజీ జెడ్పిటిసి గోపాల్ నగేష్,మండల మైనార్టీ అధ్యక్షులు హలీం, కాంగ్రెస్ యూత్ ప్రసిడెంట్ రాజు నాయక్,గోవర్ధన్,సీనియర్ నాయకులు డికంపల్లి దేవన్న,యువనాయకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## పగిడిద్ద రాజు పూజరుల విడిది కేంద్రం

### ప్రారంభించిన మంత్రి దనసరి అనసూయ సీతక్క

మేడారం,ఫిబ్రవరి20 : మంగళవారం పగిడిద్ద రాజు పూజరుల విడిది కేంద్రాన్ని పంచా యతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ 25 లక్షల రూపాయల నిధులతో నూతన విడిది కేం ద్రాన్ని నిర్మించినట్లు మంత్రి తెలిపారు. మహ బూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గం పోనుగొండ్ల గ్రామం నుంచి నేడు సాయం త్రం పెనక వంశీయుల పూజారుల ఆదివాసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల నడుమ మేడారనికి కాలి బాటన పగిడిద్ద రాజు పడిగే తో పూజారులు పయనం కానున్నారు అని ఈ సందర్భంగా ములుగు జిల్లా గోవింద రావుపేట మండలం లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వం పూజరులా కోసం 25 లక్షల రూపా యల నిధులతో విడిది కేంద్రాన్ని నిర్మించింది అని తెలిపారు.

## ప్రతిష్ఠామహోత్సవంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలి..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



శ్రీ హనుమాన్ సమేత శివ పంచాయాతన స్థిర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని బోధన్ గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కోరారు. మంగళవారం పట్టణంలోని నడి ఊర్ల హనుమాన్ ఆలయ ప్రాంగణంలో వీడీసీ ప్రతినిధులు సమావేశం నిర్వహించి కార్యక్రమాల వివరాలు వెల్లడించారు. ఈ నెల 29, మార్చ్ 1,2 తేదీలలో బ్రహ్మశ్రీ భాస్కరాచార్య గణేష్ మహారాజ్, శ్రౌతి మురళిధర శర్మ పర్యవేక్షణలో శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య, శ్రీ హంపి విద్యారణ్య మహా సంస్థానం శ్రీ విద్యారణ్య భారతి స్వామి ల కరకమలముల చేతుల మీదుగా శ్రీ హనుమాన్ సమేత శివ పంచాయతన స్థిర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా ఘనంగా చేపట్టడం జరుగుతుందని కమిటీ ప్రతినిధులు తెలిపారు. మూడు రోజుల పాటు భజన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు బాగారెడ్డి యాదవ్, కార్యదర్శి సూరి, కోశాధికారి వెంకటి, ప్రతినిధులు లింగం, సాయన్న,రాములు యాదవ్ తదితరులు ఉన్నారు.

## లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి స్థాయిలో రుణాల పంపిణీ జరగాలి

### బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశంలో కలెక్టర్ హితవు

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ప్రత్యేకించి నిజామాబాద్ జిల్లా వ్యవసాయాధారిత ప్రాంతమైనందున పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. గత ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ ఏడాది వ్యవసాయ రంగానికి 4062.20 కోట్ల రూపాయల రుణాలు అందించాలని లక్ష్యం కాగా, గత డిసెంబర్ నెల ముగిసే నాటికి రూ. 2578.40 కోట్లను పంపిణీ చేసి 63.48 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ శ్రీనివాస్ రావు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇందులో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రూ. 2437 కోట్ల రుణాలు అందించాలని లక్ష్యం కాగా, రూ. 1801.72 కోట్ల రుణాలు అందజేయడం ద్వారా 73.94 శాతం లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. అదేవిధంగా, ప్రస్తుత రబీ సీజన్లో




రూ. 1625.20 కోట్ల పంట రుణాలు అందించాల్సి ఉందని, డిసెంబర్ 31 నాటికి రూ. 776.78 కోట్లు పంపిణీ చేశామని, మర్చి నెలాఖరు నాటికి లక్ష్య సాధన పూర్తి చేసేలా కృషి చేస్తున్నామని అన్నారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, నూటికి నూరు శాతం లక్ష్య సాధనపై దృష్టి సారించాలని హితవు పలికారు. గడిచిన 2022 - 23 ఆర్థిక సంవత్సరంలోనూ నిర్దేశించిన లక్ష్యంలో కేవలం 71.72 శాతం మేర రుణాలు మాత్రమే పంపిణీ చేశారన్నారు. పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు నిస్తేజ వైఖరిని ప్రదర్శిస్తున్నాయని, ఈ ధోరణిలో మార్పు రావాలన్నారు. పంటల సాగుకు అవసరమైన పెట్టుబడిని రుణాల రూపేణా బ్యాంకర్లు అందించకపోతే రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందని, పరిస్థితి ఉత్పన్నం కాకుండా వ్యవసాయరంగానికి విరివిగా రుణాలు అందించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు. పోడు పట్టాలు పొందిన రైతులకు కూడా పంట రుణాలు అందించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద విరివిగా రుణాలు అందించాలన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద దరఖాస్తు చేసుకునే చేతివృత్తుల వారికి సత్వరమే రుణ సదుపాయం కల్పించాలని అన్నారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ డీజీఎం అనిల్ కుమార్, నాబార్డు డీడీఎం ప్రవీణ్ కుమార్, డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్, మెప్మా పీ.డీ రాజేందర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.




## 22న సెపక్ తాక్రా జిల్లా జట్ల ఎంపికలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



సెపక్ తక్రా జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22న జిల్లా హాయ్ బాలబాలికల జూనియర్, సబ్ జూనియర్ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కేశ వేణు, గాధరి సంజీవ్ రెడ్డి తెలిపారు. ఈ ఎంపికలు మోపాల్ లోని ప్రెసిడెన్సి స్కూల్ గ్రౌండ్ లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికయిన క్రీడాకారులు ఈ నెల 24, 25 తేదీలలో నల్గొండలో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో పాల్గొంటారన్నారు. అయితే సబ్ జూనియర్ విభాగంలో పాల్గొనేవారు 1-1-2009 తరువాత, జూనియర్ పాల్గొనేవారు 1-1-2004 తరువాత జన్మించిన వారు అర్హులన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంపికలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిగిత వివరాల కోసం 89858 70006 కు ఫోన్ చేసి జిల్లా సెపక్ తాక్రా అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చామకూర బాగారెడ్డిని సంప్రదించాలన్నారు.

TIMES OF VARTHA (21-02-24)R_times of varha main (13-2).qxd 2/21/2024 6:49 AM Page 4





## ధైర్యానికి, ధీరత్వానికి మరో పేరు శివాజీ

**శివాజీ మహరాజ్ ఆశయ సిద్ధికి యువత పాటుపడాలి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



ధైర్యానికి, ధీరత్వానికి మరో పేరు చత్రపతి శివాజీ మహారాజ్ అని, శివాజీ మహారాజ్ ఆశయ సిద్దికై నేటి యువత పాటుపడాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్, నాయకులు దుర్గం అశోక్ లు పిలుపు నిచ్చారు. చత్రపతి శివాజీ జయంతి వేడుకలను సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ హిందూ కమిటీ ఆద్వర్యంలో పట్టణంలోని పాతబస్టాండ్ నుండి మార్కెట్ మీదుగా పాలచెట్టు వరకు మెగా ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత చెడు మార్గంలో పయనించకుండా మహనీయుల ఆశయాలను, ఆలోచన విధానాలను అనుసరిస్తూ, మంచి మార్గంలో పయనించి ప్రయోజకులు కావాలని సూచించారు. చత్రపతి శివాజీ విదేశీ దురాక్రమదారులతో ఎన్నో యుద్ధాలు చేసి, దేశ మహిళలను, ప్రజలను కాపాడి, హిందూ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశారని, అదేవిధంగా అఖండ భారతంలో ఎన్నో రాజ్యాలు మొగలులా ఆధీనంలో ఉండి, హిందువులను ఎంతో హింసిస్తుంటే, శివాజీ వారందరినీ ఓడించి, అఖండ భరత్ ను సుసాధ్యం చేసిన వీరుడని కొనియాడారు. ప్రజలంతా శివాజీ స్ఫూర్తితో దేశాన్ని కాపాడాలని, సమాజంలో ఉన్న అంతరాలను తొలగించి, అందరూ ఐక్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ లో త్వరలో ఏర్పాటు చేయబోయే ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్ 50వేల రూపాయల విరాళాన్ని ప్రకటించగా, ఆయనకు పట్టణ హిందూ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ కమిటీ సభ్యులు శివ, సంతోష్, ప్రసాద్, పిట్టల సుధాకర్, ఆవుల సాగర్, మాయా రమేష్, రాకేష్, బండారి రవికుమార్, రొడ్డ మోహన్, సుమన్, దీక్షితులు, సురేష్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



విద్యార్థిని, విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం కిష్టయ్య, మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ రవికుమార్ లు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు, స్పోర్ట్స్ డే ఉత్సవాలను కళాశాల ప్రిన్సిపాల్ ఎం కిష్టయ్య అధ్యక్షతన మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించి, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది కళాశాల ప్రిన్సిపల్ కిష్టయ్యను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు టి ఉషారాణి, కె చంద్రకళ, ఎం రామయ్య, ఆర్ రాజమల్లు, కె జగన్మోహన్, ఎస్ మహేష్, ఈ ప్రభాకర్, బి ప్రదీప్, ఎం కోటేశ్వర్, వి శ్రీకాంత్, ఎండి వజీర్, సిహెచ్ బానేష్, కె నరసింహ, సిహెచ్ సతీష్, ఏ అనిత తదితరులు పాల్గొన్నారు.

## గద్దెకు చేరిన కంక వనం

**ప్రారంభమైన సమ్మక్క సారలమ్మ జాతర**



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:

ఏరియాలోని ఆర్కే 1ఏ గని పై సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గిరిజన జాతరలో ముఖ్యమైన కంక వనాన్ని గిరిజన పూజారులు, సింగరేణి అధికారులు, యూనియన్ నాయకులు అమ్మవార్ల గద్దెలకు చేర్చారు. ఈ మహోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఏరియా జిఎం మనోహర్, ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి లు హాజరై, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం మనోహర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 21 నుండి 24 వరకు ఆర్కే 1ఏ గనిపై నిర్వహించూ సమ్మక్క సారలమ్మ జాతరకు పట్టణ, చుట్టుపక్క గ్రామాల ప్రజలు, ఉద్యోగులు అందరు విచ్చేసి, అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, సారలమ్మ పూజారి దూలం కనకయ్య గౌడ్, ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి ఆంజనేయులు, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఆర్కేపి ఓసిపి ప్రాజెక్ట్ అధికారి గోవిందారావు, ఆర్కే 1ఏ గని మేనేజర్ జయంత్, యూనియన్ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి, బిఆర్ఎస్ కలిసే ఉన్నాయని ప్రజలందరికీ తెలుసు

**అరబిందును ఎంపీగా గెలిపించుకున్నా అభివృద్ధి ఏమి జరగలేదు**

**45 సంవత్సరాల రాజకీయంలో జీవన్ రెడ్డి మచ్చలేని నాయకుడు**

**అరవింద మాదిరిగా నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి ప్రెస్ మీట్, పబ్బులకు పరిమితం కాలేదు**

**పసుపు బోర్డు, బోధన్ షుగర్ ఫ్యాక్టరీ విషయం మర్చిపోయి ఏమైపోయావ్**

**పార్లమెంట్ నియోజకవర్గ స్థానం కాంగ్రెస్ పార్టీకే ఖాయం**

**అరవింద్ కు చురకలు పెడుతూ ధ్వజమెత్తిన డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్రంలో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఏకతాటిపైనే ఉన్నాయనే విషయం ప్రజలందరికీ తెలిసిన విషయమేనని, ఎంపీ అరవింద్ కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడంలో అర్థం ఏమి లేదని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పై ఎంపీ అరవింద్ అహంకారంతో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు తహెర్ బిన్ హందన్, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు ఒకటేనని అరవింద్ కు వ్యతిరేకంగా బిజెపి నాయకులు చేస్తున్న పనుల వెనుక కాంగ్రెస్ నాయకులు వున్నారని ఎంపీ అరవింద్ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కానీ బిజెపి, బీఆర్ఎస్ కలిసే ఉన్నాయని అది జిల్లా ప్రజలందరికి తెలుసని ఆయన అన్నారు. అరవింద్ అహంకారం జిల్లా ప్రజలకు తెలుసని, అసమర్థుడు, సన్యాసి అయిన అరవిందును ఎంపీగా గెలిపించడం వల్ల ఏమీ అభివృద్ధి జరగలేదన్నారు. అలాంటి వ్యక్తిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకొని ఐదు సంవత్సరాలు అసమర్ధుడి చేతిలో నియోజకవర్గాన్ని పెట్టడం ఇష్టం లేక ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల ప్రజలు చెంప ఛెళ్లుమనిపించేలా అక్కడి నుంచి అరవింద్ ను తరిమేశారని అరవింద్ పై తీవ్రంగా మండిపడ్డారు. మళ్లీ అసమర్థ అరవింద్ ఎంపీ కావడం ఇష్టం లేని బీజేపీ కార్యకర్తలే అరవింద్ కు వ్యతిరేకంగా ధర్నాలు చేస్తూ, కరపత్రాలు పంచుతున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి 45 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉంటూ ఎటువంటి మచ్చలేని నాయకుడని, కేవలం ప్రజల క్షేమమే, ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తారని, స్వార్ధ రాజకీయాలు గాని ఇతరులను దూషించే రాజకీయాలు జీవన్ రెడ్డికి తెలియవని అన్నారు. కానీ అరవింద్ మాదిరిగా నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి కేవలం ప్రెస్ మీట్ లకే పరిమితమవుతూ పబ్బుల్లో కాలాన్ని గడిపే వ్యక్తి జీవన్ రెడ్డి కాదని ఆయన స్పష్టం చేశారు. ఆయన ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడని బిజెపి నాయకులు గమనించాలని ఆయన తెలియజేశారు. యువకులు అరవిందద్ చెప్పిన తప్పుడు మాటలు నమ్మి తన వెంట ఉండి ఇప్పుడు అరవింద్ నిజస్వరూపం తెలిసి తప్పుడు ఆలోచనలు అర్థమై కోరుట్లలో ఒక యువకుడు కిరోసిన్ పోసుకున్నాడని గుర్తు చేస్తూ ఇది అరవింద్ అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, గతంలో కవితకు పట్టిన గతే ఇప్పుడు అరవింద్ కు కూడా పడుతుందని, జిల్లా ప్రజలు కర్రు కాల్చి అరవింద్ కు వాత పెట్టే విధంగా మూడో స్థానానికే పరిమితం చేస్తారని ఆయన అన్నారు. ఎన్నికల్లో పసుపు బోర్డు, పసుపు మద్దతు ధర తెస్తానని బాండ్ పేపర్ రాసి ఇచ్చి, బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని చెప్పి ఈ ఐదు సంవత్సరాలు ఎక్కడ గాడిదలు కాశావో ప్రజలకు చెప్పాలని మానాల మోహన్ రెడ్డి విమర్శించారు. బాండ్ పేపర్లు రాసి ఇచ్చిన విధంగా పసుపు బోర్డు పసుపు మద్దతు ధర తీసుకురాకుండా, షుగర్ ఫ్యాక్టరీని తెరిపించకుండా తప్పుడు మాటలతో, అబద్ధపు హామీలతో ఐదు సంవత్సరాలు కాలం గడిపిన ఎంపీ అరవింద్ కు ప్రజలు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్తారని, అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో అరవింద్ కు జరిగిన పరాజయమే మళ్లీ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో జరుగుతుందని, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు ఎల్లప్పుడూ పనిచేస్తారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మానాల మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంతిరెడ్డి రాజారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, యువజన కాంగ్రెస్ నాయకులు సుమన్, నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శివ, బింగి మధు సుధన్, నర్సింగ్, గంగారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**విద్యార్థులు ఆందోళనకు గురికావద్దు**

**తహసిల్దార్ రమణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం నాడు పదవ తరగతి పరీక్షల నిర్వహణపై మండల స్థాయి సమన్వయ సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తాహసిల్దార్లు రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భయాందోళనలు తొలగించి పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా అధికారులు ఇందుకోసం ప్రణాళికలు రూపొందించి పక్కాగా అమలు చేయాలన్నారు. సాధనకు ప్రత్యేక తరగతులను సైతం నిర్వహిస్తున్నారు. బాగా చదివి తల్లిదండ్రులు, బడులకు మంచిపేరు తీసుకొచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. శ్రమ ఆయుధమైతే విజయం మీ సొంతమవుతుందని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో, ఎంఈఓ, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.








జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
21-02-2024

5

# అట్టహాసంగా కేంద్రీయ విద్యాలయ నూతన భవన ప్రారంభోత్సవం

**వర్చువల్ ద్వారా ప్రారంభోత్సవం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ**

**పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా ప్రాంతంలో మినీ ట్యాంక్ బండ్ ను అనుకుని నూతనంగా నిర్మించిన కేంద్రీయ విద్యాలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసపు ఏర్పాట్ల నడుమ జరిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ జమ్మూలోని ఐ.ఐ.ఎం నుంచి వర్చువల్ విధానం ద్వారా కేంద్రీయ విద్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేయగా, నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు ఈ సంరంభంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి అరవింద్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన కేంద్రీయ విద్యాలయాలను ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశమంతటా విస్తరిస్తోందన్నారు. 2014 వరకు రాష్ట్రంలో కేవలం హైదరాబాద్, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలలోనే కేంద్రీయ విద్యాలయాలు ఉండేవని అన్నారు. ప్రస్తుతం ప్రతి జిల్లా కేంద్రంతో పాటు బోధన్, మిర్యాలగూడ, మహబూబాబాద్, సిరిసిల్ల వంటి అనేక పట్టణాల్లోనూ కేంద్రీయ విద్యాలయాలు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. నిజామాబాద్ లో 7.5 ఎకరాల విస్తీర్ణంలో రూ. 28 కోట్లు వెచ్చిస్తూ అన్ని వసతులతో కేంద్రీయ విద్యాలయ నూతన భవనాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. పదవ తరగతి వరకు కొనసాగుతున్న ఈ విద్యా సంస్థలో త్వరలోనే 12వ తరగతి వరకు అప్ గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే బోధన్ పట్టణంలోని కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణం పనులను కూడా మరింత వేగవంతం చేసి వచ్చే ఏడాది నుంచి సొంత భవనం అందుబాటులోకి తెస్తామన్నారు.

**అన్ని వసతులతో కూడిన నూతన భవనం అందుబాటులోకి రావడం సంతోషకరం.. కలెక్టర్**


కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., కేంద్రీయ విద్యాలయానికి ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో అన్ని వసతులతో కూడిన నూతన భవనం అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న కేంద్రీయ విద్యాలయాల ద్వారా నాణ్యమైన విద్య అందుతోందని అన్నారు. అయితే, నేటి రోజుల్లో అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలను కేవలం మార్కులు, ర్యాంకుల కోసం ఒత్తిడి చేస్తున్న పరిస్థితి నెలకొందని కలెక్టర్ ఒకింత ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పిల్లలు మానసిక వికాసాన్ని పెంపొందించుకోలేకపోతున్నారని, సమాజంలో మన చుట్టూ జరిగే పరిస్థితులను ఆకళింపు చేసుకోవడం లేదని అభిప్రాయపడ్డారు. మానసిక దృఢత్వం కలిగి ఉంటే, జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సవాళ్లనైనా అధిగమించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల దిశగా కూడా ప్రోత్సహిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు సరైన బాటలువేయాలని కలెక్టర్ హితవు పలికారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.., కేంద్రీయ విద్యాలయాలలో చదువుకున్న వారు దేశభక్తిని పుణికిపుచ్చుకుంటారని అన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని బోధకులకు సూచించారు. కేంద్రీయ విద్యాలయం ఆవరణలో చదువుల తల్లి సరస్వతీ మాత విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు అవసరమైన నిధులను సొంతంగా తాను సమకూరుస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ సంస్థల హైదరాబాద్ ప్రాంతీయ డిప్యూటీ కమిషనర్ మంజునాథ్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, కార్పోరేటర్ మమత, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కేంద్రీయ విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరింపజేశాయి.

# బస్సు యాత్రను జయప్రదం చేయండి

**బిజెపి మాజీ మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా నర్సాపూర్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు చేపట్టే రాజరాజేశ్వర బస్సు యాత్రను బిజెపి జయప్రదం చేయాలని దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పిలుపునిచ్చారు. ఈ నెల 23 న పటాన్ చెరు, 24 న ఉదయం సంగారెడ్డిలో, 24 న సాయంత్రం నర్సాపూర్ నియోజక వర్గాల్లో బహిరంగ సభలను నిర్వహించినట్లు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు బూతు స్థాయిలో కార్యకర్తలను సన్నద్ధం చేసినందుకు, బస్సు యాత్రను చేపట్టినట్లు దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త బూతు స్థాయి కార్యకర్త నుంచి మొదలు పెడితే సీనియర్ బిజెపి కార్యకర్తలు కూడా అందరూ ప్రజలు భారీ ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చేరు బిజెపి కార్యకర్తలు, నర్సాపూర్ బిజెపి కార్యకర్తలు, సంగారెడ్డి బిజెపి కార్యకర్తలు, వివిధ నాయకులు పాల్గొన్నారు.




## పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి

**- శిక్షణ కానిస్టేబుల్లకు ఎస్పీ బాలస్వామి సూచన**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్




మెదక్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఎంపికైన కానిస్టేబుల్ లకు మెదక్ ఎస్ పి బి బాలస్వామి వారికి కిడ్స్ ఆర్టికల్స్ మంగళవారం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శిక్షణ కోసం ట్రైనింగ్ సెంటర్ కి వెళ్తున్న 152 మందికి కిడ్స్ ఆర్టికల్స్ పంపిణీ చేసారు. వీరిలో మహిళా కానిస్టేబుల్ 39 మంది, పురుషులు 113 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ బాలస్వామి, అడిషనల్ ఎస్పీ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరాంజనేయ, శివాలయం 17వ వార్షికోత్సవం

**ప్రత్యేక పూజలు చేసిన గొట్టుముక్కల వెంకటేశ్వరరావు**

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో శ్రీ వీరాంజనేయ, శివాలయం 17వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జీవీర్) హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కేసిరెడ్డి హన్మంతు రెడ్డి, పాపిరెడ్డి నగర్ కాలనీ అధ్యకులు ఉట్ల చంద్రారెడ్డి,ఆలయ అధ్యక్షులు పేర్ని ధర్మారావు,గడ్డం రాజిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి,కర్ల తిరుపతి రెడ్డి, వనం ఆంజనేయులు, వీరేశం, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం నిర్మించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె పల్స్ పోలియో ను మండల వ్యాప్తంగా పటిష్టం గా అమలు చేయాలని ప్రాథమిక వైద్యాధికారి నాజియ తెలిపారు మంగళ వారం మండల. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోఏర్పాటు చేసిన మండల స్థాయి అధికారులు వైద్య సిబ్బంది తో అవగాహన కల్పించారు

## తాండూరు డి.ఎస్.పి గా పదవి బాధ్యతలు చేపట్టిన కొత్త బాలకృష్ణ రెడ్డికి శుభాకాంక్షలు

**మిత్రుడు బి, వెంకటేశ్వర్లు,**

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి



డి.ఎస్.పి కొత్త బాలకృష్ణా రెడ్డి ని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు .మిత్రుడు కొత్త బాలకృష్ణారెడ్డి తాండూరు డిఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ , తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థినిలు ఆత్మహత్య చేసుకోవడం ఆందోళన కలిగిస్తుంది

**ఎమ్మెల్సీ కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె గురుకుల పాఠశాలలో విద్యార్థిని ల వరస ఆత్మ హత్యల పట్ల తీవ్ర ఆందోళన కలిగిస్తుందని ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత అన్నారు మంగళ వారం మండల పరిధిలోని బుర్కచర్ల గ్రామంలో ఇటీవల ఆత్మ హత్య చేసుకున్న ఇరుగు అస్మిత కుటుంబాన్ని పరామర్శించిన అస్మిత తల్లి జ్యోతి నీ ఒదార్చి ఆర్థిక సహాయం అందించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా లో నలుగురు బాలికలు ఆత్మ హత్య చేసుకోవడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు తక్షణమే గురుకుల పాఠశాలల పై సమీక్ష నిర్వహించి పరీక్షల సమయం లో ఎలాంటి బయం ఆందోళన లేకుండా ధైర్యం కలిగించే విధంగా సైకాలజిస్ట్ లను ఏర్పాటు చేసి కౌన్సిలింగ్ ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ మంత్రి ని నియమించలేదు వెంటనే విద్యాశాఖ మంత్రి ని నియమించి వ్యవస్థను పటిష్టం చేయాలని కోరారు ఆత్మ హత్యలు చేసుకున్న కుటుంబాలకు బి అర్ యస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు ఈ కార్యక్రమం లో రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాజీ ఎమ్మెల్యే బోల్లం మల్లయ్య యాదవ్ తదతరులు పాల్గొన్నారు

## పోలీస్ శిక్షణకు వెళ్తున్న 158 స్టైఫండరీ పోలీసు కానిస్టేబుళ్లు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



పోలీస్ శాఖలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని కలిగి వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. తెలంగాణ పోలీస్ నియామక మండలి ద్వారా ఎంపికైన వారిలో తొమ్మిది నెలల లిశిక్షణ కోసం పోలీస్ శిక్షణ కేంద్రాలకు వెళ్ళుతున్న 158 మంది సివిల్/ఏఆర్ స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళకు పోలీస్ ఐడెంటిఫికేషన్ కార్డు, కిట్ అర్టికల్స్ ను పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందించే రీతిలో ఇచ్చే తొమ్మిది నెలల పోలీస్ శిక్షణ కాలాన్ని చక్కని అవకాశంగా భావించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. శిక్షణ ప్రారంభంలో కుటుంబ సభ్యులతో గడిపిన క్షణాలు గుర్తు చేసుకొని భావోద్వేగాలకు గురికాకుండా మానసిక బలం కలిగి వుండాలని సూచించారు. ఏదైనా సమస్య వుంటే తోటి వారితో పంచుకోవడం ద్వారా మానసిక ప్రశాంత కలిగి వుంటుందని అన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి సమస్య వచ్చిన సమర్థవంతంగా ఎదుర్కోనేలా 9 నెలలలో శిక్షణ పొందలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో ఎంపికైన అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేసిన నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ నుండి శిక్షణకు వెళ్తున్న158 మందిలో 54 మంది సివిల్ ట్రైనీ కానిస్టేబుళ్ళు, 55 మంది ఆర్మూడ్ రిజర్వ్ కానిస్టేబుళ్ళు ఉన్నారన్నారు. అలాగే లి33 మంది మహిళ సివిల్ కానిస్టేబుళ్ళు,16 మంది మహిళా ఆర్మూడ్ రిజర్వ్ ట్రైనీ కానిస్టేబుళ్ళు ఉన్నారన్నారు.లివీరందరికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీతో పాటు, పిటిసి వరంగల్, సిటిసీ సైబరాబాద్, 8వ బెటాలియన్ల్లో తొమ్మిది నెలల శిక్షణ ఇవ్వనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ గణేష్, అక్తరూనీసాబేగం, కామరాజు , శ్రీశైలం, అప్పలనాయుడు, సిఐ అంజలి, సిఐ స్వామి, సిఐ వెంకన్న, సెక్షన్ సూపరింటెంట్ జానకి రామ్ పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థలో సీఆర్పీలు కీలకం.

**ఖమ్మం డీఈవో సోమ శేఖర శర్మ**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



విద్యా వ్యవస్థలో సీఆర్పీ (క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్)లు కీలకమని ఖమ్మం డీఈవో సోమ శేఖర శర్మ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని డీఈవో కార్యాలయంలో సమగ్ర శిక్షలో పనిచేసే సీఆర్పీల డైరీని ఆవిష్కరించి మాట్లాడారు ప్రతీ నివేదిక అందజేయడం లో, బడి బయటి పిల్లలను గుర్తించి, బడిలో చేర్పించడం లో సీఆర్పీలు అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు షేక్ మహబూబ్ పాషా అనేక సమస్యలను డీఈవో దృష్టికి తీసుకెళ్లగా, జిల్లా స్థాయిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కారం చేస్తామన్నారు. సీఆర్పీలు మరింత అంకిత భావంతో పనిచేసి జిల్లా విద్యా శాఖ ను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంవో) రవి కుమార్, సూపరింట్ండెంట్ శ్రీధర్ బాబు, సీనియర్ అసిస్టెంట్ జీఎస్ ప్రసాద్ , జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా, ప్రధాన కార్యదర్శి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భగవాన్, వైస్ ప్రెసిడెంట్ వీరయ్య, మైసయ్య , మహిళ కార్యదర్శి లత,రవి బాబు, నాగేశ్వర్ రావు,తిరపయ్య,లచ్చి రామ్ ప్రసాద్,ప్రవీణ్, వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (21-02-24)R_times of varha main (13-2).qxd 2/21/2024 6:49 AM Page 6



## సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలం పరిశీలించిన అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట మెదక్



మెదక్ జిల్లా నిజాంపేట్ మండలంలోని చల్మెడ గ్రామంలో గత కొన్ని రోజులుగా విద్యుత్ సమస్య కొరత తీవ్రంగా ఏర్పడడంతో విద్యుత్ కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలను గుర్తించిన గ్రామ మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, గ్రామ వార్డు సభ్యులు కలిసి గ్రామ శివారులో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలం కేటాయిస్తూ గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ కు మంగళవారం తీర్మానం కాపీ అందచేసారు. మంగళవారం విద్యుత్తు అధికారులు స్థలం పరిశీలించి, ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ త్వరలోనే నిర్మాణపనులు చెప్పాడుతామని తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో యువరైతు మృతి


టైమ్స్ ఆఫ్ వార్త - రామయంపేట్ మెదక్



మెదక్ జిల్లా రామయంపేట మండలం క్యాట్రాల గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దేగల శ్రీనివాస్ వయసు 30 గల రైతు మంగళవారం ఉదయం తన వ్యవసాయ పొలానికి నీరు పెట్టడానికి వెళ్లి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసు కున్న బంధువులు, స్థానికులు ఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు అతడు వెంటనే మరణించినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానికులు మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## ఇసుక ట్రాక్టర్ ను ఢీకొని ప్రభుత్వ ఉద్యోగి మృతి

టైమ్స్ అఫ్ వార్త - మెదక్



మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి ఇసుక టాక్టర్ను సుజిత్ అనే జూనియర్ అసిస్టెంట్ తన ద్వి చక్ర వాహనంతో వెనుక నుండి ట్రాక్టర్ ను ఢీ కొట్టాడు. మెదక్ పట్టణం గాంధీనగర్ చెందిన సుజిత్ రాందేవ్ చౌరస్తా నుంచి తన ద్వి చక్ర వాహనం పై నుంచి ఇంటికి వెళ్తున్నారు. మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట నిలిపిన ఇసుక ట్రాక్టర్ ను చూడకుండా ఢీకొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. హుటా హుటిన ఆసుపత్రికి తరలించ గా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సుజిత్ రెడ్డిపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో విధులు చేసేవారని స్థానికులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# జోరుగా కొనసాగుతున్న పారిశుధ్యం పనులు....





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో పారిశుధ్యం పనులు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వం పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడంతో యుద్ధప్రాతిపదికన పనులు నిర్వహిస్తు న్నారు. ఎడపల్లి మండలంలో ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో, గ్రామ సెక్రెటరీలు పారిశుధ్యం, పలు పాఠశాలలు, అంగన్వాడీ లు, బస్టాండ్ లు ముళ్ళ పొదలను తొలగించడం, కాలనీల్లో డ్రైనేజీలు శుభ్రపరచడం, కచ్చా డ్రైనేజీలు ఏర్పాటు చేయడం,ప్రధాన రహదారులు, వీధి మార్గాలని శుభ్రం చేస్తూ గ్రామాల్లో ప్రజల నుండి మన్ననలు పొందుతున్నారు.వీటికి గాను ప్రత్యేకంగా కూలీలను ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు చెత్తను తొలగించడంతో వీధులన్నీ శుభ్రంగా కనబడడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, సెక్రెటరీ లు తదితరులు ఉన్నారు.

## మనో ధైర్యంతో జీవితంలో ఎదగాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె బాలికలు ఆత్మ నున్యత భావనకు గురి కాకుండా ఎంతటి సమస్య నైన మనోధైర్యం తో ఎదుర్కోవాలని మండల విద్యాదికారి నాజీయ అన్నారు మంగళ వారం మండల కేంద్రం లోని కస్తూరి భా గాంధీ బాలికల పాటశాల లో మానసిక వికాసం పై అవగాహన కల్పించి మాట్లాడుతు చిన్న చిన్న విషయాలకు ఎవరు తొందర పడొద్దని తల్లి దండ్రులకు మీ సమస్య లు తెలియ జేయడం తో సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పరీక్ష ల సమయం లో ఏ ఒక్కరు మానసికంగా వేదన చెందవలసిన అవసరం లేదని మీకు కటినంగా ఉన్న సబ్జెక్ట్ పై అవగాహన కల్గించు కావాలని ఇంటి వద్ద అయిన మరెక్కడైనా మీకు ఎలాంటి వేధింపులు ఉన్న మన పెద్దవారికి చెప్పాలని లేదంటే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు ఎలాంటి అగాయిత్యాం చేసుకోవద్దని తెలిపారు ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ కమలమ్మ పాఠశాల ప్రిన్సపాల్ ధనలక్ష్మి వైద్య సిబ్బంది శ్రీదేవి ఆశ కార్యకర్తలు లక్ష్మి నాగమణి తదితరులు పాల్గొన్నారు

## స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమం

### పిల్లలే ఉపాధ్యాయులైన వేళ

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటిలో స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులుగా,అధికారులుగా ప్రజాప్రతినిధులుగా,తమదైన పాత్ర పోషించి అలరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఇండ్లసృజన, మండల విద్యాధికారిగా రమనబోయిన ప్రవస్థి, మండల రెవెన్యూ ఆఫీసర్ గా గౌడి చర్ల ప్రణతి,జిల్లా విద్యాధికారిగా రేగటి ఉషశ్రీ, జిల్లా పరిషత్ చైర్మన్ గా సిరివి భావన, జిల్లా కలెక్టర్గా గౌడిచర్ల ఆరాధ్య,డిప్యూటీ కలెక్టర్ గా గుగులోతు జ్ఞానేశ్వరి, విద్యాశాఖ మంత్రిగా జెక్కి సహరి శ్రీ, ముఖ్యమంత్రిగా గుండ్ల అక్షిత్ గౌడ్ పాత్రలను పోషించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుండి ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని ఎదగాలన్నారు,భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉద్యోగాలు సంపాదించి ప్రజలకు సేవ చేయాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇష్టంతో కష్టమైన సరే భవిష్యత్తులో వివిధ రంగాలలో విద్యార్థులు ఎదిగి తల్లిదండ్రులకు,గ్రామానికి, గురువులకు ఉన్నత పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,ఎల్లయ్య జ్యోతి ,రవీందర్, ఆంజనేయులు, రమాదేవి, మంజుల పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 21-02-2024


# ఫర్హాన్ అక్తర్ డాన్ 3లో కియారా



రామ్ చరణ్ తో 'గేమ్ చెంజర్' సినిమా చేస్తున్న బాలీవుడ్ నటి కియారా అద్వానీ ఇప్పుడు మరో పెద్ద ఛాన్స్ కొట్టేసింది. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ తీయబోయే 'డాన్ 3' సినిమాలో కియారా అద్వానీ చేస్తున్నట్టుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. ఇందులో రణవీర్ సింగ్ కథానాయకుడిగా నటిస్తుండగా, అతనికి జోడీగా కియారా అద్వానీ చేస్తున్నట్టుగా చిత్ర నిర్వాహకులు ప్రకటించారు. ఇది ఇంతకు ముందు తీసిన 'డాన్' సినిమాకి రెండో సీక్వెల్ గా రావటం విశేషం. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ సామాజిక మాధ్యమం ద్వారా ఈ విషయాన్ని చెపుతూ, మా డాన్ యూనివర్స్‌కి స్వాగతం అంటూ కియారా అద్వానీ కి చెప్పారు. కియారా మొదటిసారిగా రణవీర్‌సింగ్‌తో ఈ సినిమాలో నటిస్తున్నారు, ఇంతకు ముందు ఆమె రణవీర్ సింగ్ తో చెయ్యలేదు. ఇంతకు ముందు వచ్చిన రెండు సినిమాలలో షా రుఖ్ ఖాన్, ప్రియాంక చోప్రా నటించారు, ఇప్పుడు రణవీర్ సింగ్ ఈ మూడో సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నారు.ఇది ఒక యాక్షన్ సినిమాగా తెరకెక్కనుందని అంటున్నారు, ఇందులో కియారా అద్వానీ ఒక యాక్షన్ పాత్రలో కనిపించ నున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, కియారా ఇంకో యాక్షన్ సినిమాలో కూడా నటిస్తున్నారు. హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కలిపి నటిస్తున్న 'వార్ 2'లో కూడా కియారా అద్వానీ కథానాయికగా నటిస్తోంది. ఇంతవరకు యాక్షన్ పాత్రలు చెయ్యని కియారా ఇప్పుడు ఈ 'డాన్ 3', 'వార్ 2' లతో, యాక్షన్ జానర్‌లో కూడా తన ప్రతిభ చూపించుకోవడానికే అవకాశం దక్కింది. అలాగే తెలుగులో 'గేమ్ చెంజర్' లో రామ్ చరణ్ పక్కన నటిస్తోంది. దీనికి శంకర్ దర్శకుడు. ఈ సినిమా తెలుగుతో పాటు అన్ని భాషల్లో విడుదలవుతోంది.




## కొత్త పూజాను చూస్తారంటున్న హెగ్డే

గత ఏడాది ఏప్రిల్‌లో విడుదలైన సల్మాన్ 'కిసీ కా భాయ్ కిసీకి జాన్' తర్వాత పూజా హెగ్డే సినిమా ఒక్కటి కూడా విడుదల కాలేదు. దాదాపు ఏడాది నుంచి తమ అభిమాన తార వెండితెరపై కనిపించకపోవడం పూజా అభిమానులను ఆవేదనకు గురి చేస్తున్న అంశం. అయితే.. ఈ బాధ ఈ ఏడాది అక్టోబర్ 11 వరకేనని, ఆరోజు షాహిద్‌కపూర్‌తో తాను నటిస్తున్న 'దేవ' విడుదల కానున్నదని, అందులో కొత్త పూజాని చూస్తారని మంగళూరు భామ పూజా హెగ్డే అంటున్నారు. తన కెరీర్‌లో ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను 'దేవ'లో చేస్తున్నట్టు పూజ చెప్పారు. ఓ హై ప్రొ÷ల్ కేస్ ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో ఈ సినిమా కథ నడుస్తుందని, కథనం షాక్‌కు గురిచేస్తుందని, తన పాత్ర తీరుతెన్నులు ఆడియన్స్‌ని షాక్‌కి లోనుచేస్తాయని పూజా తెలిపారు.

## పాత జ్ఞాపకాలు అమోఘం

### బికినీ ఫోటోలను విడుదల చేసిన ఇలియానా



గోవా బ్యూటీ ఇలియానాకు బీచ్ అన్నా, బాత్ టబ్ అన్నా ప్రాణం. కుదిరితే బీచ్ దగ్గర విహరిస్తుంటుంది. లేదా ఇంట్లో ఉన్న బాత్ టబ్‌నే బీచ్ గా భావిస్తూ నీటితో ఆడుత ంటుంది. కెరీర్ బిగినింగ్ నుంచి జీరో సైజ్ బాడీని మెయినటెన్ చేస్తున్న కథానాయిక ఈమె. గతేడాది ఆగస్ట్ ఒకటో తేదీని ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం అమ్మతనాన్ని ఆస్వాదిస్తోంది. తాజాగా ఇలియానా పోస్ట్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతోంది. ఆమె గర్భవతిగా ఉన్న సమయంలో బికినీ ధరించి బాత్రూమ్‌లో దిగిన ఫొటో ఒకటి ఇన్స్టాలో షేర్ చేసింది. ఈ మిర్రర్ సెల్ఫీ బ్లాక్ అండ్ వైట్‌లో ఉండటం విశేషం. బ్లాక్ బికినీలో ఓ చేత్తో తన బేబీ బంప్‌ను చూపిస్తూ సెల్ఫీ దిగింది. 'ఏడాది కిందట. నాలుగు నెలల ప్రెగ్నెంట్‌గా ఉన్న సమయంలో ఇలా' అనే క్యాప్షన్‌తో ఇలియానా ఈ ఫొటో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం తన పార్టనర్‌తో అమెరికాలో ఉన్న ఆమె గర్భవతిగా ఉన్నప్పటి ఫొటోలు చూసుకుంటూ ఆ జ్ఞాపకాలను నెమరువేసుకుంటోంది. ఆమె ఈ మధ్య తన పార్ట్‌నర్ మైఖేల్ డోలాన్‌తో కలిసి వాలెంటైన్స్ డే సెలబ్రేట్ చేసుకుంది. ప్రస్తుతం ఇలియానా హిందీలో రెండు చిత్రాల్లో నటిస్తోంది.



## గుండెపోటుతో నటుడు రుతురాజ్‌సింగ్ మృతి

చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. టెలివిజన్ నటుడు రుతురాజ్ సింగ్ గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయాడు. ప్రస్తుతం ఆయన వయసు 59. ఈ విషయాన్ని ఆయన సన్నిహితులు ధృవీకరించారు. అనారోగ్యం కారణంగా ఇటీవలే ఆసుపత్రిలో చేరిన రుతురాజ్ కోలుకుని ఇంటికి వచ్చాడని, అయితే ఆయన మరోసారి అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలించేలోపే గుండెపోటుతో ప్రాణాలు విడిచినట్లు వెల్లడించారు.

# బాబు నెం1 బుల్ షిట్ గయ్




## 8న విడుదలకు సన్నాహాలు

బిగ్ బాస్ ఫేం, యంగ్ ట్యాలెంటెడ్ అర్జున్ కళ్యాణ్, కుషితకల్లపు హీరో హీరోయిన్స్‌గా లక్ష్మణ వర్మ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'బాబు నెం1 బుల్ షిట్ గయ్'. డీడీ క్రియేషన్స్ బ్యానర్ పై దండు దిలీప్ కుమార్ రెడ్డి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మార్చి 8న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ట్రైలర్ ను బేబీ చిత్ర నిర్మాత ఎస్. కె. ఎన్ , దర్శకుడు సాయిరాజేష్, నిర్మాత వివేక్ కూచిభొట్ల విడుదల చేశారు. సాయిరాజేష్ మాట్లాడుతూ 'ఈ సినిమా ట్రైలర్ అద్భుతంగా అనిపించింది. ఒకే ట్రైలర్ లో విభిన్న ఎమోషన్స్ ని చూపించడం బావుంది. సినిమాకి చాలా మంచి పాజిటివ్ బజ్ వుంది. అర్జున్ కళ్యాణ్ లో ఎప్పుడూ ÷ర్ తో ఉంటాడు. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరారు. హీరో అర్జున్ కళ్యాణ్ మాట్లాడుతూ : యూనిక్ కాన్సెప్ట్ తో థ్రిల్లర్, డ్రామాగా రూపొందిన చిత్రమిది. చాలా కష్టపడి మూడు భాషల్లో ఈ సినిమా చేశాం. ఈ ప్రాజెక్ట్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళుతుందని నమ్ముతున్న. చాలా డిఫరెంట్ గా చేశాం. ప్రేక్షకుల తప్పకుండా ఆదరించాలి' అని అన్నారు. అర్జున్ కళ్యాణ్, కుషితకల్లపు చాలా హార్డ్ వర్క్ చేశారు. మంచి సినిమా అవుతుందని దర్శకుడు లక్ష్మణ వర్మ అన్నారు.

## ఆకట్టుకుంటున్న ఆపరేషన్ వాలెంటైన్ ట్రైలర్




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్ శక్తి ప్రతాప్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో మానుషి చిల్లర్ హీరోయిన్‌గా నటించింది. భారత వైమానిక దళ ధైర్య సాహసాలు, త్యాగాలను ఆవిష్కరిస్తూ యథార్థ సంఘటనల ఆధారంగా 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రాన్ని తెరకెక్కించారు. మార్చి 1వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం ట్రైలన్‌ను విడుదల చేసింది తెలుగులో ఈ మూవీ ట్రైలర్‌ను టాలీవుడ్ పవర్ స్టార్ రామ్ చరణ్ విడుదల చేయగా.. హిందీలో సల్మాన్ ఖాన్ రిలీజ్ చేశారు. రామ్ చరణ్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేస్తూ తన తమ్ముడు వరుణ్ తేజ్‌పై ప్రశంసలు కురిపించారు. 'ఎప్పుడూ ప్రయోగాలు చేస్తూ గర్వించేలా చేస్తుంటావ్. ఈ సారి ఇండియా అంతా గర్వపడే సినిమా చేశావ్' అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ ట్రైలర్‌లోని సీన్లు, విజువల్స్, యాక్షన్ సీన్స్ చూస్తే రోమాలు నిక్కబొడుచుకోవాల్సిందే. ఎయిర్‌ఫోర్స్ అధికారిగా వరుణ్ తేజ్ చేసిన సాహసాలు ఈట్రైలర్‌లో కళ్లకు కట్టినట్లు చూపించారు. ముఖ్యంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ శిబిరంపై జరిగిన దాడిన, తర్వాత భారత వైమానిక సైన్యం తిరుగుబాటు వంటి సన్నివేశాలతో ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిగా ఉంది. ఈ చిత్రంలో వరుణ్ ఐఏఎఫ్ అధికారిగా నటిస్తుండగా, రాడార్ ఆఫీసర్‌గా మానుషి చిల్లర్ కనిపించనుంది. మంచినటిగా గుర్తింపు తెచ్చుకున్న రుహానీశర్మ కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తోంది. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్, రినైసన్స్ పతాకాలపై సందీప్ ముద్దా ఈ చిత్రాన్ని నిర్మించారు.



## నేడు గోవాలో నటి రకుల్ పెళ్లి

### హాజరు కానున్న పలువురు ప్రముఖులు

గత రెండేళ్లలో బాలీవుడ్‌లో ఎన్నో సెలబ్రిటీల పెళ్లిళ్లు జరిగాయి. ఇక ఇప్పుడు రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఆ జాబితాలో చేరనుంది. హీరో, ప్రొడ్యూసర్ అయిన జాకీ భగ్నానీని రకుల్ ప్రేమించి పెళ్లి చేసుకోనుంది. ఫిబ్రవరి 21న గోవాలో రకుల్, జాకీ డెస్టినేషన్ వెడ్డింగ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఇక దానికోసం రెండు రోజుల ముందే అక్కడికి చేరుకున్నారు. రకుల్, జాకీ.. ఇద్దరికీ బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉంది. అందుకే హిందీ సినీ పరిశ్రమలో వీరిద్దరికీ క్లోజ్ అయిన నటీనటులు ఈ వివాహానికి హాజరు కానున్నారు. అంతే కాకుండా ఒక సీనియర్ నటి ఈ పెళ్లిలో డ్యాన్స్ చేయడంతో పాటు తనకు కాబోయే భార్య రకుల్‌కు ఒక స్పెషల్ సర్‌ప్రైజ్‌ను కూడా ప్లాన్ చేశాడట జాకీ. రకుల్ ప్రీత్ సింగ్, జాకీ భగ్నానీ మూడేళ్ల క్రితం తమ ప్రేమ గురించి సోషల్ మీడియాలో ప్రకటించారు. అప్పటినుండి వీరి పెళ్లి ఎప్పుడా అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. చివరగా గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుంది అని రూమర్ మొదలయ్యింది. అది రూమర్ కాదు.. నిజమే అని కన్ఫర్మ్ అయ్యింది. ఇక ఈ పెళ్లిలో తనకు కాబోయే భార్య రకుల్‌కు స్పెషల్ సర్‌ప్రైజ్‌ను లాన్ చేశాడట జాకీ భగ్నానీ. అక్కడ తన కోసం పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నాడని సమాచారం. లవ్ స్టోరీపై ఒక ప్రత్యేకంగా పాటను రాయించాడట జాకీ. మయూర్ పూరీ అనే రైటర్‌తో రకుల్, తన ప్రేమకథను 'బిన్ తేరే' అనే పాటను తయారు చేయించాడట. ఈ పాటపై పెళ్లిలో జాకీ స్పెషల్ పెర్ఫార్మెన్స్ ఉంటుందని సమాచారం. బిన్ తేరే' పాటకు తనిష్క్ బాగ్చీ సంగీతాన్ని అందించగా.. జాహ్రాహ్ ఎస్ ఖాన్, రోమీలతో పాటు జాకీ స్వయంగా దీనిని పాడాడు. 'రకుల్ కోసం రాయించిన ఈ పాట కోసం జాకీ తన ప్రాణం పెట్టాడు. ఇది పెళ్లిలో ముఖ్యమైన ఘట్టం కానుంది. తనకు గుర్తుండిపోయే గిఫ్ట్ ఇవ్వాలనే ఆలోచనతో ఈ ఐడియాతో ముందుకొచ్చాడు. ఈ పాట వారి ప్రేమకథను సెలబ్రేట్ చేసే విధంగా ఉంటుంది' అని జాకీ సన్నిహితులు రివీల్ చేశారు. దీంతో పాటు పెళ్లికి వచ్చిన గెస్టులకు కూడా స్పెషల్ పర్ఫార్మెన్స్‌లు ఉండనున్నాయి. సీనియర్ నటి శిల్పా శెట్టి.. తన భర్త రాజ్ కుంద్రాతో కలిసి రకుల్, జాకీల పెళ్లిలో పెర్ఫార్మ్ చేయనున్నట్టు సమాచారం. లక్ష్మి మంచు, ప్రగ్యా జైస్వాల్, అజయ్ దేవగన్.. ఇలా ఎందరో సెలబ్రిటీలు రకుల్, జాకీల పెళ్లిలో సందడి చేయనున్నారు. పెళ్లి పనుల కోసం గోవాకు బయల్దేరే ముందు ముంబాయ్‌లోని సిద్ధి వినాయకుడి ఆలయాన్ని సందర్శించుకుంది ఈ జంట. దానికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి కూడా. 2021లో ముందుగా వీరి ప్రేమ గురించి బయట పెట్టారు.రకుల్, జాకీ. అప్పటినుండి ఇప్పటివరకు వీరుపెద్దగా బయట కలిసి కనిపించకపోయినా.. సందర్భం వచ్చినప్పుడల్లా సోషల్ మీడియాలో ఒకరిపై మరొకరికి ఉన్న ప్రేమను బయటపెడుతూనే ఉన్నారు.

TIMES OF VARTHA (21-02-24)R_times of varha main (13-2).qxd 2/21/2024 6:49 AM Page 8



## నాలుగో టెస్ట్‌కు టీమిండియా సన్నద్ధం

### బుమ్రాకు విశ్రాంతిని ఇచ్చే యోచన



**రాంచి,ఫిబ్రవరి 20:** ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టుకు భారత జట్టులో రెండు మార్పులు జరుగనున్నాయి. ఈనెల 23న రాంచిలో ప్రారంభమయ్యే మ్యాచ్‌లో ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినిచ్చే అవకాశముంది. అయిదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో బుమ్రా అత్యధిక వికెట్ల (17)తో సత్తాచాటాడు. రెండో టెస్టులో ఒంటిచేత్తో జట్టుకు విజయాన్ని అందించాడు. గాయం కారణంగా రెండు, మూడు టెస్టులకు దూరమైన కేఎల్ రాహుల్ నాలుగో మ్యాచ్‌కు అందుబాటులో ఉండనున్నాడు. 'భారత జట్టు మంగళవారం రాంచి బయల్దేరింది. బుమ్రాకు విశ్రాంతినిచ్చే అవకాశముంది. రాహుల్ మ్యాచ్ ఫిట్‌నెస్ సాధిస్తున్నాడు. రాంచి టెస్టుకు అతను అందుబాటులో ఉండొచ్చు' అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

## బౌలింగ్ భారంతో బ్యాటింగ్‌లో విఫలం

### జోరూట్ వైఫల్యంపై మార్క్ బుచర్

లండన్,ఫిబ్రవరి 20



బౌలింగ్ భారం పెంచడం వల్లే జోరూట్ బ్యాటింగ్‌లో విఫలమవు తున్నాడని ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ మార్క్ బుచర్ అభిప్రాయపడ్డాడు. భారత్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్ లో రూట్ ఇప్పటివరకు ఆరు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 77 పరుగులే సాధించాడు. 100 ఓవర్లకు పైగా బౌలింగ్ చేశాడు. అత్యుత్తమ బ్యాటర్‌ను ఆల్‌రౌండర్‌గా మార్చి ప్రధాన బౌలర్ల కంటే ఎక్కువ ఓవర్లు వేయించినపుడు బ్యాటింగ్‌లో అతడు విఫలమైతే ఆశ్చర్యపోకండి. ఫాస్ట్ పిచ్‌లపై ఆడేటప్పుడు ఇంగ్లాండ్‌కు జోరూట్ రూపంలో ఒక్క స్పిన్నర్ ఉంటే చాలు అని ఒకప్పుడు కొందరు మాట్లాడారు. అప్పుడు సైతం నేను ఖండించాను. ఒక బ్యాటర్‌పై బౌలింగ్ భారం ఎక్కువగా పడితే బ్యాట్‌తో ఆశించిన ఫలితాలు రావు' అని మార్క్ బుచర్ అన్నాడు. ఈ సిరీస్‌లో టాస్ ఎక్కువగా భారత్‌కే అనుకూలించిందని, మొదట బౌలింగ్ చేయాల్సి వచ్చినపుడు మరింత మెరుగైన బౌలర్లు ఉండాలన్నాడు. 'ప్రధాన స్పిన్నర్ జాక్ లీచ్ గాయంతో వైదొలిగాడు. భారత్‌లో స్పిన్‌కు సహకరించే పిచ్‌లపై అనుభవజ్ఞుడైన స్పిన్నర్ లేకుండా ఆడటం మూర్ఖత్వమే. రెహాన్ అహ్మద్, హార్ట్‌లీ బాగా ఆడారు. కానీ బౌలింగ్ చేసే సమయంలో రెండో, నాలుగో ఇన్నింగ్స్‌లో మాత్రమే కాకుండా మొదటి, మూడో ఇన్నింగ్స్‌లోనూ ప్రభావం చూపాలి. జోరూట్ లాంటి పార్ట్‌టైం స్పిన్నర్‌కు ప్రధాన స్పిన్ బాధ్యతలు అప్పగిస్తే నష్టపోతాం. ఈ సిరీస్‌లో భారత్ ఫేవరెట్‌గా మారడానికి ఇదే ప్రధాన కారణం' అని అన్నాడు. పార్ట్‌టైమ్ స్పిన్నరైన రూట్‌కు భారత్‌లో మెరుగైన బౌలింగ్ రికార్డు ఉంది. ఇంగ్లాండ్ బౌలింగ్ లైనప్‌లో అనుభవలేమి వల్ల కెప్టెన్ స్టోక్స్ అతడిపై ఎక్కువగా ఆధారపడుతున్నాడు. హైదరాబాద్‌లో జరిగిన మొదటి టెస్టులో 5 వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్ విజయంలో జోరూట్ కీలక పాత్ర పోషించాడు.

## శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగా రికార్డు

### టీ20 క్రికెట్‌లో వంద వికెట్లు సాధించిన బ్యాటర్




**కొలంబో,ఫిబ్రవరి 20:** శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగా టీ20 క్రికెట్‌లో రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 100 వికెట్లు తీసిన రెండో శ్రీలంక బౌలర్‌గా నిలిచాడు. అతనికంటే ముందు లసిత్ మలింగా 76 టీ20ల్లో ఈ ఫీట్ సాధించగా హసరంగా కేవలం 63 మ్యాచుల్లోనే 100 వికెట్లు సాధించాడు. దీంతో మలింగాను అధిగమించి వేగంగా 100 వికెట్లు తీసిన శ్రీలంక బౌలర్‌గా అవతరించాడు. అఫ్గానిస్థాన్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భాగంగా ఫిబ్రవరి 19న జరిగిన రెండో టీ20లో రెండు వికెట్లు పడగొట్టిన హసరంగా మొత్తం 101 వికెట్లతో నిలిచాడు. అంతర్జాతీయ ఆటగాళ్లలో అఫ్గనిస్థాన్ బౌలర్ రషీద్‌ఖాన్ 53 మ్యాచుల్లోనే ఈ రికార్డు నెలకొల్పి ప్రస్తుతం వేగంగా 100 వికెట్లు తీసిన మొదటి బౌలర్‌గా కొనసాగు తుండగా హసరంగా రెండో స్థానంలో నిలిచాడు. ఇప్పటివరకు 11 మంది ఆటగాళు టీ20ల్లో 100 వికెట్ల మైలురాయిని చేరుకున్నారు.

# కోహ్లీని వదలని డీప్ ఫేక్ భూతం

### బెట్టింగ్ యాప్‌ను ప్రచారం చేస్తున్నట్టుగా వైరల్



**ముంబై,ఫిబ్రవరి 20:** డీప్‌ఫేక్ ఫొటోలు, వీడియోల కట్టడికి ఓ వైపు కేంద్రం, మరోవైపు సామాజిక మాధ్యమ సంస్థలు చర్యలు చేపడుతున్నా.. నకిలీల బెడద తప్పట్లేదు. తాజాగా టీమ్‌ఇండియా మాజీ సారథి, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ కి సంబంధించిన డీప్‌ఫేక్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఓ బెట్టింగ్ యాప్‌ను అతడు ప్రచారం చేస్తున్నట్లు అందులో ఉండటం గమనార్హం. ప్రముఖ టీవీ ఛానల్ లైవ్ న్యూస్ కార్యక్రమంలో కోహ్లీ యాడ్‌ను ప్రసారం చేసినట్లు సైబర్ కేటుగాళ్లు ఈ వీడియోను సృష్టించారు. గతంలో కోహ్లీ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూకు సంబంధించిన వీడియో క్లిప్‌ను మార్ఫింగ్ చేసి.. బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తున్నట్లు రూపొందించారు. తక్కువ పెట్టుబడితో సులువుగా ఎక్కువ డబ్బులు ఎలా సంపాదించవచ్చో క్రికెటర్ చెబుతున్నట్లుగా అందులో ఉంది. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా.. అది నకిలీదని పలువురు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. దీనిపై కోహ్లీ ఇంకా స్పందించలేదు. ఈ మధ్యకాలంలో సెలబ్రిటీల డీప్‌ఫేక్ వీడియోలు తీవ్ర కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. ఇటీవల క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ కూడా ఓ గేమింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తున్నట్లు నకిలీ వీడియో వైరల్ అవగా, దాన్ని ఆయన ఖండించారు. వీడియోలో ఉన్నది తాను కాదంటూ స్పష్టతనిచ్చారు. టెక్నాలజీని ఇలా విచ్చలవిడిగా దుర్వినియోగం చేయడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి వీడియోలు, ప్రకటనలు, యాప్‌లు ఎక్కడ కన్పించినా వెంటనే సంబంధిత అధికారులకు రిపోర్ట్ చేయండి. సామాజిక మాధ్యమాలు అప్రమత్తంగా ఉంటూ ఈ ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి. నకిలీ సమాచారం, డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తిని అరికట్టేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవడం అత్యవసరం అని సచిన్ పోస్ట్ చేశారు. అంతకుముందు సచిన్ కుమార్తె సారా తెందూల్కర్ డీప్‌ఫేక్ ఫొటోలు కూడా వైరల్ అయ్యాయి. ఇక సినీ తారలు రష్మిక, కత్రినాకైఫ్ మార్ఫింగ్ వీడియోలు కలకలం సృష్టించాయి. దీన్ని కేంద్రం తీవ్రంగా పరిగణించింది. అవసరమైతే ఇందుకోసం కొత్త చట్టం తీసుకొస్తామని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వెల్లడించారు.

# యశస్వి జైస్వాల్ 'పుల్' షాట్‌కు ఓ ప్రత్యేకత




### చిన్ననాటి కోచ్ ఆరిఫ్ హుస్సేన్ వ్యాఖ్య

ముంబై,ఫిబ్రవరి 20(ఆర్‌ఎన్‌ఎ):టీమ్ ఇండియా యువ సంచలనం యశస్వి జైస్వాల్ అమ్ములపొదిలోని 'పుల్' షాట్‌కు ఓ ప్రత్యేకత ఉందని అతడి చిన్ననాటి కోచ్ ఆరిఫ్ హుస్సేన్ వ్యాఖ్యానించాడు. ఈ సందర్భంగా అతడికి సంబంధించిన ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. 'యశస్వి లో ఏదో ప్రత్యేకత ఉందని మేం బలంగా నమ్మేవాళ్లం. దీంతో అతడి ప్రతిభకు పదునుపెట్టాలని భావించి ముంబయికి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. అతడికి ప్రయాణ ఖర్చులు, శిక్షణను అందించాం. ఆ ఫలితాలు ఇప్పుడు మన కళ్ల ముందు కనిపిస్తున్నాయి. అతడు చురుకైన ఆటగాడని మొదట్లోనే గుర్తించాం. 2007-08లో నా అకాడమీలో చేర్చుకొన్నాను. ఏడాదిలోపే సీనియర్ జట్టులో స్థానం సాధించాడు. అక్కడ అన్ని అవకాశాలను అందించాం' అని వివరించాడు. యశస్విని తీర్చిదిద్దడంలో ముంబయి క్రికెట్ అసోసియేషన్ పాత్ర చాలా ఉందని ఆరిఫ్ వెల్లడించాడు. 'నేడు అతడు ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. దీనిని కొనసాగిస్తాడని ఆశిస్తున్నాను. మొదట్లో చాలా శ్రద్ధగా కృషి చేసి చాలా అంశాలు నేర్చుకొన్నాడు. నాయకత్వ లక్షణాలు చూపాడు. జైస్వాల్‌లో ఏదో ప్రత్యేకత ఉంది. ఎన్నడూ భయపడి వెనక్కి తగ్గలేదు. అతడికి 'పుల్' ఫ్యామిలీ షాట్ వంటిది. దీనికి కారణం అతని సోదరుడు తేజస్వి దీనిని అద్భుతంగా ఆడతాడు. ఈ యువ ఆటగాడు కూడా త్వరలోనే ఉన్నత శిఖరాలకు చేరుకొంటాడని ఆశిస్తున్నా' అని సగర్వంగా చెప్పాడు. యశస్వి టెస్ట్ కెరీర్‌ను ఘనంగా మొదలుపెట్టాడు. ఏడు మ్యాచ్‌ల్లో 861 పరుగులు సాధించాడు. వీటిల్లో రెండు ద్విశతకాలు, ఒక శతకం, రెండు అర్ధ శతకాలు ఉన్నాయి. ఇక ఇంగ్లాండ్‌పై స్వదేశంలో చెలరేగిపోయాడు. కేవలం ఆరు ఇన్నింగ్సుల్లో 545 పరుగులు చేశాడు. రెండు డబుల్ సెంచరీలూ ఈ సిరీస్‌లో సాధించనవే. అంతేకాదు ఇటీవల 12 సిక్సర్ల సాయంతో చేసిన 214 పరుగులతో వసీం అక్రం రికార్డును సమం చేశాడు. జైస్వాల్‌ను పాక్ దిగ్గజ స్పిన్నర్ డానిష్ కనేరియా పొగడ్తలతో ముంచెత్తాడు. అతడు తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ 'గంగూలీ, సెహ్వాగ్ ప్రతిభను కలబోసినట్లు యశస్వి ఆటతీరు ఉంటుంది. వీరూ లెఫ్ట్‌హ్యాండ్ వెర్షన్‌ను చూసినట్లనిపిస్తుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ సీమర్లలో అండర్సన్ ఒకడు. దాదాపు 700 వికెట్లు సాధించాడు. అలాంటి ఆటగాడు వేసిన ఉచ్చును ఈ కుర్రాడు వెంటనే గ్రహించాడు. దానిని పూర్తిగా ధ్వంసం చేశాడు' అని అన్నాడు. మరో యువ ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ కూడా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన్నాడని డానిష్ అభిప్రాయపడ్డాడు. తాను చూసిన ఉత్తమ ఇన్నింగ్స్‌ల్లో అతడిది కూడా ఒకటని పేర్కొన్నాడు.

# బెన్‌స్టోక్స్ వస్తే బౌలింగ్ రాటుదేలుతుంది

## ఇంగ్లాండ్ కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్



ముంబై,ఫిబ్రవరి 20(ఆర్‌ఎన్‌ఎ): టీమ్‌ఇండియాతో జరిగే చివరి రెండు టెస్టుల్లో బెన్ స్టోక్స్ బౌలింగ్ చేస్తే జట్టు మరింత బలంగా మారుతుందని ఇంగ్లాండ్ కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ అన్నాడు. కానీ సవాళ్లతో కూడిన ఉపఖండ పిచ్‌లపై అతడు బౌలింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాడని అనుకోవడంలేదన్నాడు. గతేడాది స్టోక్స్ మోకాలికి శస్త్ర చికిత్స జరిగింది. దీని నుంచి పూర్తిగా కోలుకునేందుకు తాత్కాలికంగా బౌలింగ్‌కు విరామం ఇచ్చాడు. గత మూడు టెస్టుల్లో ఆ లోటు స్పష్టంగా కనిపించింది. రాంచిలో జరగనున్న నాలుగో టెస్టుకు ముందు పిచ్ పరిస్థితి అంచనా వేసిన తర్వాతే స్టోక్స్ బౌలింగ్ చేయడంపై, తుది జట్టు ఎంపికపై నిర్ణయానికి వస్తామని మెకల్లమ్ తెలిపాడు. బెన్ స్టోక్స్ బౌలింగ్‌కు అందుబాటులో ఉంటే జట్టు మరింత బలంగా మారుతుంది. అతడు చాలా తెలివైనవాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శన చేయగలిగే ఫిట్‌నెస్ ఉండి ఎక్కువ ఓవర్లు వేసేలా శరీరం సహకరిస్తేనే అతడు బౌలింగ్‌కు దిగుతాడు. రాంచీ పిచ్‌ను అంచనా వేసిన తర్వాత తుది జట్టు ఎంపిక ఉంటుంది. ఒలి రాబిన్‌సన్ , అట్కిన్‌సన్ లాంటి ఆటగాళ్లతో మాకు బౌలింగ్ ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. నాలుగో టెస్టుకు స్పిన్ పిచ్‌ను సిద్ధం చేస్తారని అనుకుంటున్నాను. ఇప్పుడున్న జట్టుతో సంతృప్తిగా ఉన్నాం. గత మూడు టెస్టుల్లో మా ఆటగాళు మంచి ప్రదర్శనే చేశారు. చివరి రెండు టెస్టుల్లో తిరిగి పుంజుకుంటాం' అని అన్నాడు. మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-1తో ముందంజలో నిలిచింది. వరుస ఓటములతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ర్యాంకులో ఇంగ్లాండ్ ఎనమిదో స్థానానికి పడిపోయింది. స్వదేశంలోని లార్డ్స్ మైదానంలో వచ్చే ఏడాది జరగనున్న ÷నైల్లో ఆడాలనుకుంటే ఆ జట్టు తిరిగి పుంజుకోవాల్సిందే.

## చదువులకు ఊతమిచ్చేలా వైఎస్సార్ కళ్యాణమస్తు

### చదువుతో పాటు..వయసు నిబంధన పెట్టాం

### బాల్య వివాహాలను కూడా అడ్డుకున్న ఘనత

### 10,132 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు చెక్కులు

### బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన సిఎం జగన్

**అమరావతి,ఫిబ్రవరి20:** అక్టోబరు-డిసెంబరు 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,132 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు కింద చెక్కులను సిఎం జగన్ అందించారు. వైఎస్సార్ షాదీ తోఫా క్రింద రూ.78.53 కోట్ల ఆర్థిక సాయాన్ని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేసారు. ఈ సందర్భంగా సీఎం వైయస్.జగన్ మాట్లాడుతూ దేవుడి దయతో ఈరోజు మరో మరో మంచి కార్యక్రమం జరుగుతుంది. దాదాపుగా 10,132 మంది జంటలకు మంచి చేసే కార్యక్రమం. వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా కార్యక్రమంలో... పిల్లలను చదవించే విషయంలో ఒక అడుగు ముందుకు వేసి, ఆ చదువులను ప్రోత్సహిస్తూ వధూవరులు ఇద్దరూ పదోతరగతి పాసై ఉండాలన్న నిబంధన పెట్టాం.

దీనివల్ల ఈ స్కీంలో అర్హత రావాలంటే, ఆ మేరకు కనీస విద్యార్హత ఉండాలి కాబట్టి పిల్లలను చదివించడానికి ఈ కార్యక్రమం ప్రోత్సాహం ఇచ్చేదిగా ఉంటుంది. రెండో నిబంధన ప్రకారం కచ్చితంగా వధువుకు 18సంవత్సరాలు, వరుడికి 21 సంవత్సరాలు వయస్సు ఉండాలి. దీనివల్ల 15,16 సంవత్సరాలకే పదోతరగతి పూర్తయిన, 18 సంవత్సరాల కంటే ముందు పెళ్లి జరిగితే ఈ స్కీంకు అర్హత రాదు. మరోవైపు ఇంటర్‌మీడియట్ చదువుకు ప్రభుత్వం అమ్మఒడి పథకం కింద సాయం చేస్తుంది కాబట్టి ఆ దిశగా అడుగులు వేస్తారు. ఇంటర్ పూర్తయిన తర్వాత పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విద్యాదీవెన కింద ప్రభుత్వం చెల్లి స్తుంది. పిల్లల బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ ఖర్చులకోసం వసతి దీవెన కార్యక్రమం కింద డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి కోర్సులు చదివే వారికి ఆ విద్యాసంవత్సరంలో ప్రతి ఏప్రిల్‌లో ఒక్కోక్కరికి రూ.20వేల వరకు ఇస్తున్నాం. ఈ రెండు స్కీంలు ఉన్నాయి కాబట్టి చదువులను ప్రోత్సహిస్తూ.. ప్రతి అమ్మాయి, అబ్బాయి గ్రాడ్యుయేట్స్ అయ్యే విధంగా అడుగులు వేయించగలుగు తున్నామని అన్నారు. కుటుంబంలో తల్లి చదువుకుని ఉంటే ఆ తర్వాత తరంలో వచ్చే పిల్లలు ఆటోమేటిక్‌గా చదువుల బాటపడతారు. భవిష్యత్‌లో కుటుంబాల తలరాతలు మారాలన్నా, మంచి జీతాలతో ఉద్యోగాలు రావాలన్నా.. మంచి చదువులు మన చేతుల్లో ఉంటే, మన తలరాతలు మార్చే ఆస్తి మన చేతుల్లోనే ఉంటుందని జగన్ అన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 21-02-2024
9

## కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు అందజేత



**టైమ్స్ ఆఫ్ వార్త - రాజంపేట**

ఎల్లారెడ్డి శాసనస భ్యులు మదన్ మోహన్ రావు, కామారెడ్డి రెవెన్యూ డివిజన్ అధికారి వై రంగనాథ రావు మంగళవారం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని రాజంపేట మండలంలోని 16 మంది లబ్ధిదారులకు తాడ్వాయి మండల కేంద్రంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రాష్ట్రం నుంచి రాజ్యసభకు ముగ్గురు ఏకగ్రీవం

**ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు**

**మూడు నామినేషన్ల తిరస్కరణ.. బిఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర,**

**కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ ఎన్నిక**



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

తెలంగాణ నుంచి రాజ్యసభ ఎంపీలుగా 3 ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారంతో ముగిసింది. మూడు స్థానాలకు బరిలో ముగ్గురే మిగలడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్, బిఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర ఎన్నికైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. రాజ్యసభ ఎన్నికలకు ఇటీవల షెడ్యూల్ విడుదలైంది. 15 రాష్ట్రాలకు చెందిన 56 మంది రాజ్యసభ సభ్యుల ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుంది. బిఆర్ఎస్ ఎంపీలైన వద్దిరాజు రవిచంద్ర, కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు.

# బోనకల్ మండలంలో జోరుగా అక్రమ ఇసుక రవాణా

**వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా**

**తోలుతున్న వైనం**

**అధికారులు పట్టించుకోవడం లేదంటున్న**

**స్థానికులు**

**చర్యలు తీసుకుంటామంటున్న తాహాసిల్దార్**





**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

మండల పరిధిలోని రాయన్నపెట ఇసుక రేవు నుంచి రోజుకు పదుల సంఖ్యలో ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా అదే గ్రామానికీ చెందిన కొంతమంది ఇసుక మాఫియా ముఠా గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు.గతవారం రోజులుగా ట్రాక్టర్ల ద్వారా జోరుగా ఇసుక రవాణా జరుగుతున్నా అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు తెలుపుతున్నారు.స్థానిక పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ నుంచీ ఒకరీని పెట్టినట్లు అధికారులు చెబుతున్న మండల కేంద్రంలో నుంచి అక్రమ ఇసుక రాత్రి పగలు తేడా లేకుండా ఒక్క కూపన్ నుంచి నాలుగైదు ట్రిప్పుల ఇసుకను బయట వ్యక్తులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారనీ స్థానికులు స్వయంగా మాట్లాడుకుంటున్నారు. అక్రమార్కులు నిత్యం ఇసుకను తరలించడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడడమే కాకుండా ప్రభుత్వం త్వరలో ప్రారంభించనున్న ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి ఇసుక కొరత ఏర్పడనుందని మండల ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా కు అడ్డు కట్ట వేస్తారో లేదో వేచి చూడాల్సిందే? తాహాసిల్దార్ వివరణ:అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహాశీల్దర్ అనిశెట్టి పున్నం చందర్ తెలిపారు.ఒక కూపున్ కు ఒక టిప్పు ఇసుకకు మాత్రమే అనుమతి ఉందనీ,కూపన్ లో ఉన్న సమయంలోనే తోలకాలు



జరపాలని అన్నారు.ఇదే విషయమై పోలీసు అధికారులతో కూడ చర్చించినట్లు తెలిపారు.

## నేటి నుంచి మేడారం మహాజాతర

**వెలసిన గుడారాలు.. బయలెల్లిన పగిడిద్దరాజు**

**నేడు కన్నెపల్లి నుంచి రానున్న సారలమ్మ**

**రేపు చిలకలగుట్ట నుంచి సమ్మక్క.. జాతరకు రూ.105 కోట్లతో ఏర్పాట్లు**

**12 వేల మంది సిబ్బందితో భారీ బందోబస్తు**

**మేడారం నుంచి నవతెలంగాణ**

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

మేడారం సమ్మక్క, సారక్కల మహా జాతర బుధవారం ప్రారంభం కానుంది. ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే ఈ జాతరకు లక్షలాది మంది సందర్శకులు తరలిరానున్నారు. ఇప్పటికే చాలా మంది తమ మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో భాగంగా మహబూబాబాద్ జిల్లా పూనుగొండ్ల గ్రామం నుంచి సమ్మక్క భర్త పడగ రూపంలోనున్న పగిడిద్దరాజు, కన్నాయిగూడెం మండలంలోని కొండాయి నుంచి గోవిందరాజులును, తాడ్వాయి మండలం కన్నెపల్లి నుంచి సారలమ్మను తీసుకొని బుధవారం మేడారంలోని గద్దెలపై ప్రతిష్ఠించనున్నారు. గురువారం సాయంత్రం చిలకలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకొని వచ్చి గద్దెలపై ఉంచనున్నారు. అధికారిక లాంఛనాలతో ఉద్విగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. లక్షలాది మంది ప్రజల నడుమ యాటలు, కోళ్ల బలులతో సమ్మక్కను తీసుకువచ్చే రహదారిపై రక్తతర్పణం చేస్తారు. శివసత్తులు, కొమ్ము వాయి ద్యాలు, ఆదివాసీ యువతీయువకుల సంప్రదాయ నృత్యాల నడుమ భారీ పోలీసు బందోబస్తుతో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. కాగా, జాతరకు ప్రయాణీకుల సౌకర్యార్థం ఆర్టీసీ 6 వేల బస్సులను ఏర్పాటు చేసింది.

**పడగ రూపంలో బయలెల్లిన పగిడిద్దరాజు**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల గ్రామం నుంచి సమ్మక్క భర్త పగిడిగిద్దరాజుకు పెనుక వంశానికి చెందిన ప్రధాన పూజారి పెనుక రాజేశ్వర్ తదితరులు ఊమంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆచార వ్యవహారాలతో పగిడిద్దరాజు ను పెళ్లి కుమారుడిగా ముస్తాబు చేశారు. అనంతరం అక్కడ నుంచి మేడారానికి అటవీ మార్గంలో కాలినడకన కర్లపెల్లి, గుండ్లవాగు మీదుగా గోవిందరావుపేట మండలం లక్ష్మీపురం చేరుకుంటారు. గోవిందరావుపేట మండలం లక్ష్మీపురం గ్రామంలో రాత్రి బస చేయడానికి పగిడిగిద్దరాజు పూజారుల కోసం నిర్మించిన భవనాన్ని మంగళవారం మంత్రి సీతక్క ప్రారంభించారు. పగిడిద్దరాజు పూజారులు బుధవారం మధ్యాహ్నం జంపన్నవాగు వద్దకు చేరుకుంటారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్.. మోసకారి పార్టీలు

(మొదటి పేజీ తరువాయి)..





సావంత్ దీమా వ్యక్తపరిచారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో భారతీయ జనతా పార్టీ తలపెట్టిన విజయ సంకల్ప యాత్ర భువనగిరి, నల్లగొండ, హైదరాబాద్, మల్కాజ్ గిరి లోకసభ నియోజకవర్గాల క్లస్టర్ లకు చెందిన ముఖ్య నేతలతో ఏర్పాటుచేసిన విజయ్ సంకల్ప యాత్ర బహిరంగ సభలో గోవా సీఎం డాక్టర్ ప్రమోద్ సావంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు భారీ బైక్ ర్యాలీని పట్టణంలో నిర్వహించారు. ఆయనకు పుష్ప గుచ్చాలతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు పాశం భాస్కర్ అధ్యక్షతన నిర్వహించబడింది. వివిధ నియోజకవర్గాల నుండి వచ్చిన భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ, అబద్దాలతో కూడిన ఆరు గ్యారెంటీల ను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి అధికారంలో వచ్చిందని,గతంలో పోరాడి తెచ్చుకున్న తెలంగాణా లో కెసిఆర్ కూడా నిధులు, నియామకాలు, నీళ్లు వంటి గ్యారెంటీ పథకాలతో ప్రచారం చేసి పది సంవత్సరాలపాటు అధికారంలో ఉండి ఓటమి పాలయ్యారు ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక మనుగడ సాధించలేక ప్రజల ముందు అబాసు పాలు కాక తప్పదని డాక్టర్ ప్రమోద్ సావంత్ జోస్యం చెప్పారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమృత కాల్ లో దేశవ్యాప్తంగా అమలౌతున్న నారిశక్తి, యువశక్తి, కిసాన్ శక్తి, గరీబీ హటావో, క్లీన్ ఇండియా వంటి పథకాల తీరును చూసిన భారత ప్రజలు నయా భారత్ నిర్మాణం కోసం నరేంద్ర మోడీని మరో మారు ప్రధానిగా చూడాలని బలంగా కోరుకుంటున్నారని డాక్టర్ ప్రమోద్ సావత్ దీమా వ్యక్తపరిచారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం జాతి, మత భేదం లేకుండా అందరి వికాసం కోరుకుంటూ కృషి చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత్ భారత్ ను నిర్మించి ప్రపంచ దేశాల్లోనే ప్రగతి పదంలో నడుస్తున్న దేశంగా తీర్చిదిద్దాలన్నదే ప్రధాని ఆకాంక్షఅని అన్నారు. దేశంలో ఎక్కడైతే కాంగ్రెస్ ప్రభుత్వాలు కొనసాగుతున్నాయో అక్కడ పేదరికం పెరిగిపోతున్నదని, అదే నరేంద్ర మోడీ హాయంలో 25 కోట్ల పేద ప్రజానీకానికి లబ్ధి చేకూర్చే విధంగా పనిచేయడం జరుగుతున్నదన్నారు. పది సంవత్సరాలలో కేంద్రం లోని మోడీ ప్రభుత్వం 28 రాష్ట్రాలలో సూపర్ ఫాస్ట్ రైళ్ళను నడుపుతున్నదని. 20 రాష్ట్రాలలో మెట్రో రైళ తోపాటు వందే భారత్ సూపర్ ఫాస్ట్ రైళ్ళను నడుపుతోందని ఆయన వివరించారు. బి.ఆర్.ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలు ఒకటేనని తెలంగాణ ప్రజలు సురక్షితంగా సుభిక్షంగా జీవించాలంటే భారతీయ జనతా పార్టీని అధికారంలో తేవాలని సీఎం కోరారు. 500 సంవత్సరాల కాలం నాటి భారతీయుల కల అయోధ్యలో రామ మందిరం నిర్మాణం చేపట్టి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చింది ప్రధాని మోడీ అని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం అభివృధి కోసం ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం సుమారు 12 లక్షల కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్రానికి అందించి విద్య, వైద్యం, రహదారుల నిర్మాణం ఉపాధి, సంక్షేమ అభివృద్ధి రంగాల్లో నిధులు అందించి అభివృద్ధి పరిచిన ఘనత బిజెపి పార్టీదే అని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ భువనగిరి ఖిల్లా సాక్షిగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి సాదించుకున్నామన్నారు. జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే వృధా అని అన్నారు. దేశమంతా భిన్న సంస్కృతులు, భిన్న ప్రజలు ఉన్నా అందరూ మా మోడీ అనిగర్వంగా చెప్పుకుంటున్నారని ఆయన తెలిపారు. మోడీ వచ్చాక ప్రపంచంలో ఎక్కడైనా భారతీయులకు గౌరవం పెరిగిందని అన్నారు అబ్దుల్ కలాం రాష్ట్రపతి హొదాలో అమెరికా పోతే బూట్లు విప్పి చెక్ చేసి అవమానించారని కానీ భారత ప్రధాని అమెరికా అధ్యక్షుడి భుజంమీద చేయివేసి మాట్లాడే స్థాయి కి మోడీ ఎదిగినారని అన్నారు. పదవివచ్చాక రాజకీయ నాయకులు గతాన్ని మర్చిపోతారు కాని చాయ్ అమ్ముకున్న స్థాయి నుండి వచ్చానని గర్వంగా చెప్పుకొనే ది మోడీ ఒక్కడే అని అన్నారు. కరోనా కాలం లో దేశ ప్రజలకు ధైర్యం చెప్పి కాపడటమే కాక ప్రపంచానికి వాక్సిన్ అంది ఘనత ప్రధానిదని తెలిపారు. మోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచ 5 వ ఆర్ధిక శక్తి నుండి మూడవ స్థానం తీసుకువచ్చేందుకు మోడీ సంకల్పమన్నారు. మేడ్ ఇన్ ఇండియా ద్వారా దేశంలోనే ప్రతి ఎలక్ట్రానిక్ వస్తువులు తయారు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. తెలంగాణా జాతిపిత అవుదామనుకున్న కేసీఆర్ 10 ఏళ్లకే అతని భవిష్యత్తు పరిసమాప్తి అయిందని విమర్శించారు. కాంగ్రెస్ హామీలపై ఇప్పుడే విమర్శించను.. కానీ వారు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే వదిలిపెట్టేది లేదన్నారు. కెసిఆర్ పద్ధతి ఓడ ఎ కేంతవరకు ఓడ మల్లయ్య, కూడ దిగిన తర్వాత బోడు మల్లయ్య అన్న చందాన ఉంటుందని ఈటల రాజేందర్ నిశితంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ భువనగిరి ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఎన్ వివిఎస్ ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్,డాక్టర్ మనోహర్ రెడ్డి చింతల రామచంద్రారెడ్డి, డాక్టర్ ప్రకాశ్ రెడ్డి, వర్షిత్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, పార్టీ కిసాన్ మోర్చా ఓ బి సి మోర్చా, మహిళా మోర్చా ,తదితర మోర్చాల నాయకులు,నాయకులు పడమటి జగన్మోహన్ రెడ్డి, పడాల శ్రీనివాస్, ఉమా శంకర్, రత్నపురం బలరాం, రత్నపురం శ్రీశైలం, ఉదుత భాస్కర్, జనగాం నరసింహ చారి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్‌కు పచ్చజెండా..



విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో జాతీయ రహదారులుగా విస్తరించాల్సిన రాష్ట్ర రహదారుల జాబితాను కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి అందజేశారు. ఆయా రహదారులను జాతీయ రహదారులుగా ప్రకటించాల్సిన ఆవశ్యకతను వివరించారు. నితిన్‌గడ్కరీని సీఎం రేవంత్ రెడ్డి ఆయన అధికారిక నివాసంలో కలిశారు. దాదాపు గంటన్నరపాటుసాగిన ఈ భేటీలో సీఎంతోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఢిల్లీ తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. తొలుత రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం చౌటుప్పల్-భువనగిరి-తుఫ్రాన్-సంగారెడ్డి-కంది పరిధిలో యుటిలిటీస్ (కరెంటు స్తంభాలు, భవనాల తదితరాలు) తొలగింపునకు సంబంధించి ఖర్చు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనపై చర్చ జరిగింది. యుటిలిటిస్ తరలింపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని పది నెలల క్రితం భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తెలపకపోవడంతో ఈ విషయంలో ప్రతిష్టంభన నెలకొంది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తరువాత యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని భరించేందుకు సమ్మతిస్తూ ఎన్‌హెచ్ఏఐకు లేఖ పంపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి గడ్కరీ వద్ద ప్రస్తావించగా ఆయన ఈ అంశంపై ఎన్‌హెచ్ఏఐ అధికారులను ఆరా తీశారు. యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని మెలిక పెట్టినదెవరంటూ అధికారులపై కేంద్ర మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని భరిస్తే భవిష్యత్‌లో టోల్ ఆదాయంలో సగం రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని గుర్తుచేశారు. యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని తామే భరిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్‌కు సంబంధించి భూసేకరణ, విధానపరమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి తెలిపారు. హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసల రహదారిగా, హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వరకు ఉన్న రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. సీఆర్ఐఎఫ్ (కన్‌స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) నిధుల మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సూచించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 21-02-2024


## బాసర సరస్వతి ఆలయంలో పూజలు

### ప్రారంభమైన బిజెపి ప్రచార రథం

### వచ్చే ఎన్నికల్లో మళ్లీ విజయం మాదే

### ఎంపి సోయం బాపూరావు వెల్లడి



నిర్మల్,ఫిబ్రవరి20 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మరోమారు ఆదిలాబాద్‌లో బిజెపి జెండా ఎగురే స్తామని ఎంపి సోయం బాపూరావు వెల్లడించారు. తెలంగాణలో అత్యధిక సీట్లను కైవసం చేసుకుంటా మని అన్నారు,. మోడీ పాలనా దక్షతే మా ప్రచారం అని అప్రారు. ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి కమలం పార్టీ శ్రీకారం చుట్టింది. నేటి నుంచి మార్చి 2 వరకు విజయసంకల్ప యాత్ర పేరుతో రథయాత్రలు చేపట్టాలని నిర్ణయించింది. అందులో భాగంగా మంగళవారం ఉదయం బాసర సరస్వతీ దేవి ఆలయం నుంచి బీజేపీ విజయసంకల్ప యాత్ర ప్రారంభమైంది. ఎంపీ సోయం బాపురావు, ఎమ్మెల్యే రామారావు పాటిల్ .. వాహనాలకు పూజలు నిర్వహించి అనంతరం యాత్రను ప్రారంభించారు. అంతకుముందు ఎంపీ సోయంబాపురావు, బీజేపీ నేతలు సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ బాపురావు మాట్లాడుతూ.. విజయ సంకల్ప యాత్రలతో పార్లమెంట్ ఎన్నికల శంఖారావం పూరిస్తున్నామన్నారు. మోదీ పాలనలో జరిగిన అభివృద్ధి, జరగబోయే అభివృద్ధిని ప్రజలకు వివరిస్తామని తెలిపారు. బీఆర్‌ఎస్‌తో పొత్తు ఉండదని.. అది మునిగే పడవ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ నుంచి తానే పోటీలో ఉంటానని.. భారీ మెజారిటీతో గెలుస్తానని ఎంపీ సోయం బాపురావు ధీమా వ్యక్తం చేశారు. అలాగే.. బాసరలో అస్సోం సీఎం హేమంత బిస్వా శర్మ, యాదాద్రిలో గోవా సీఎం ప్రమోద్ సావంత్ రథయాత్రలో పాల్గొంటారు. నారాయణపేటలో కిషన్ రెడ్డి, తాండూరులో రథయాత్రలో బండి సంజయ్ పాల్గొననున్నారు. డీకే అరుణ, ఈటల, లక్ష్మణ్, ఎంపీ ధర్మపురి అర్వింద్ తదితరులు రథయాత్రలో పాల్గొంటారు. 17 పార్లమెంట్, 14 అసెంబ్లీ సెగ్మెంట్లలో 5,500 కిలోమీటర్ల మేర రథయాత్రలు సాగనున్నాయి. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులను కమలం పార్టీ నేతలు కలుసుకో నున్నారు. కేంద్ర విజయాలు, కాంగ్రెస్ కుంభకోణాలు, బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని బీజేపీ నేతలు చెబుతున్నారు.

## రాజీవ్ రహదారి వంకరలు సరిచేయరా

### గత ప్రభుత్వం మాటలు చెప్ప కాలయాపన



కరీంనగర్,ఫిబ్రవరి20 : రాజీవ్ రహదారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డు మార్గం లో నిత్యం ప్రమాదాలు సర్వసాధారణంగా మారా యి. ఈ రహదారిని సక్రమంగా మార్చాలని తెలం గాణ ఉద్యమ సమయంలో సిఎం కెసిఆర్, హరీష్ రావులు డిమాండ్ చేయడమే గాకుండా ఆందోళనలు కూడా చేపట్టారు. అయినా అది సాకారం కాలేదు. ఇప్పటికీ దానిని పట్టిచుకోవడం లేదు. రాజీవ్ రహ దారిపై 24 గంటలపాటు వాహనాల రద్దీ ఉంటుం ది. వంకరలు మూలములపులు సరి చేయాలన్న డిమాండ్‌ను గత ప్రభుత్వం ఏనాడూ పట్టించుకో లేదు. ఇటువంటి ప్రమాదకరంగా ఉన్న ప్రాంతంలో రాజీవ్ రహదారికి రక్షణ చర్యలు పటి ష్టం గా ఏర్పాటు చేయాల్సి ఉండగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో వాహన దారుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ప్రమాద సంఘటన జరిగిన సమయాల్లో అధికారులు హడావుడి చేసి నియంత్రణ చర్యలు చేపడతామని చెప్పడం మినహా శాశ్వతంగా ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తుండడంతో ప్రమాదాలు పునరావృత మవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. వరుస ప్రమాదాలు జరిగి వాహనదారులు ప్రాణాలు గాలిలో కలుస్తున్నా రాజీవ్‌రహదారి నిర్వహణ సంస్థకాని, ఆర్‌అండ్‌బీ అధికారులు, పోలీసులు, ఇతర ఉన్నతాధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోకపోవడం ఆందోళనను కలిగి స్తున్నది. రక్షణ చర్యలు చేపట్టకుండా నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తూ ఇంకెందరి ప్రాణాలు బలితీసు కుంటారని ప్రజలు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని రాజీవ్ రహదారి, ఇతర ప్రధాన రహదారులు, రోడ్లతోపాటు గ్రామీణ ప్రాంతాల రోడ్లను ఆనుకుని ఉన్న వ్యవసాయ బావులు, ఎస్సారెస్పీ కాలువలు ఎలాంటి రక్షణ లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయి. సాగునీటికాలువలవద్దరక్షణ గోడలు, ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## రక్తసిక్తంగా మారుతున్న రహదారులు

### అతివేగం,మద్యం కారణంగా తరచూ ప్రమాదాలు

నెల్లూరు,ఫిబ్రవరి20 : జిల్లాలోని రహదారులు ప్రమాద కేంద్రాలుగా మారడంతో రోజుకు రెండు నుంచి మూడుకుపైగానే ప్రమాదాలు జరు గుతున్నాయి. జాతీయ రహదారిపై నిబంధనలు పాటించే వాహన దారు లు కనిపించడం లేదు. నిబంధనల అమలులో వాహనదారులు, అధికా రులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎంతో మంది క్షతగాత్రులు అవుతుండగా సగటున రోజుకి ఒకరైనా ప్రాణాలు విడుస్తున్నారు. అతివేగం, నిద్రమత్తు, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. మరోవైపు రోడ్ల పక్కన విచ్చలవిడిగా వాహనాలు ఆపుతుండటం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటి నివారణకు పోలీసు శాఖ, రవాణా శాఖలతోపాటు మరి కొన్ని శాఖలు చర్యలు చేపట్టాల్సి ఉన్నా ఎవరికి వారుగా మిన్నకుండిపోతున్నారు. రోడ్డు పక్కనే వాహనాలు నిలుపుదలను అరికట్టడంలో అధికారులు నిత్యం విఫలమవుతూనే ఉన్నారు. దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే లారీలు, వాహనాల నిలుపుదల కోసం జిల్లాలో ఐదు ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఇక్కడ వాహనాలు ఆపడం, డ్రైవర్లు స్నానం చేసేందుకు, వంటలు వండుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. కావలి నుంచి తడ వరకు ఈ ప్రాంతాలు ఉన్నా ఇక్కడ నిలిపే వారి సంఖ్య అతి తక్కువగానే ఉంటోంది. మద్యం దుకాణాలు, దాబా హోటళ్ల వద్ద గంటల తరబడి వాహనాలు ఆపుతున్నారు. దీంతో ఈ వాహనాల ద్వారానే ప్రమాదాల సంఖ్య అధికంగా ఉంటుంది. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు కలిసి పని చేయాల్సిన పలు శాఖల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. జాతీయ రహదారులపై క్రాస్ పా యింట్లను ఆర్టీవో, పోలీసు, విద్యార్థులు సంయుక్తంగా సర్వే చేసి గుర్తించారు. 3వేలకుపైగానే క్రాస్ రోడ్లు ఉన్నట్టు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. డేంజర్ స్పాట్లను గుర్తించినా వాటిలో పూర్తి స్థాయిలో ప్రమాదాలను నివారించడంలో ఆర్టీవో అధికారులు సైతం నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తు న్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తూనే ఉన్నామని పోలీసులు అంటున్నారు. అతివేగం ప్రమాదాలకు కారణమని పదే పదే తెలుపుతున్నా ప్రజలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు.

## కరీంనగర్‌లో భారీ అగ్ని ప్రమాదం

### వలసకార్మికుల పూరిళ్లు దగ్ధం

కరీంనగర్,ఫిబ్రవరి20: కరీంనగర్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. జగిత్యాల రహదారిలోని సుభాష్‌నగర్‌లో వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన కార్మికులు పూరిళ్లు వేసుకుని నివాస ముంటున్నారు. ఈ ప్రాంతంలో మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 5 గ్యాస్ సిలిండర్లు పేలాయి. మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారు. పూరిళ్లలోని కార్మిక కుటుంబాలు మేడారం జాతరకు వెళ్లడంతో ప్రాణనష్టం తప్పింది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## బిజెపి విజయ సంకల్పయాత్ర ప్రారంభం

- కృష్ణానది ఒడ్డున కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు
- ఉమ్మడి వరంగల్ మినహా అన్ని జిల్లాల్లో యాత్రలు
- ఎవరితోనూ పొత్తు ఉండదని మరోమారు స్పష్టీకరణ



నారాయణపేట,ఫిబ్రవరి20 : పార్లమెంటు ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్ ఎన్నికల రణభేరి మోగిస్తోంది. మరోవైపు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలో 14 శాతం ఓట్లు, 8 అసెంబ్లీ సీట్లు సాధించి జోష్ మీదున్న బీజేపీ కూడా ఎన్నికల సమర సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా చేపట్టిన భాజపా విజయ సంకల్పయాత్రలు ప్రారంభం అయ్యాయి. రాష్ట్రంలోని అత్యధిక లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నారాయణపేట జిల్లా కృష్ణాలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ యాత్రను ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మక్తల్‌లో కృష్ణా నది వద్ద కృష్ణమ్మ విగ్రహానికి పూజలు చేసి బీజేపీ విజయ సంకల్ప యాత్రను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు డీకే అరుణ, ఏపీ జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి సమ్మక్క, సారక్క గిరిజన యూనివర్సిటీకి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. పదేళ్ళలో కేంద్రం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను యాత్రల్లో ప్రజలకు వివరిస్తామని చెప్పారు. గతంలో బీఆర్‌ఎస్ చేసిందేమీ లేదు. కాంగ్రెస్ చేయబోయేది ఏమీ లేదు. బీజేపీపై ప్రజలకు విశ్వాసం ఉంది. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసి మెజార్టీ ఎంపీ సీట్లు గెలుస్తాం. కంటి వైద్యం కోసమో కాంగ్రెస్ అధిష్టానాన్ని కలవడం కోసమో కేసీఆర్ ఢిల్లీ వెళ్తున్నట్లు ఉంది. బీఆర్‌ఎస్‌తో మాకు పొత్తు ప్రసక్తే లేదు' అని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఒక్క వరంగల్ తప్ప రాష్ట్రంలోని 17 ఎంపీ నియోజకవర్గాల్లో బీజేపీ విజయసంకల్ప యాత్రలు క్లస్టర్ల వారిగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా ఆయన శంఖారావం పూరించారు. ఆ పార్టీ రాష్ట్రాన్ని ఐదు క్లస్టర్లుగా విభజించి యాత్రలను కొనసాగించనుంది. 17 పార్లమెంటు నియోజకవర్గాలు, 114 అసెంబ్లీ సెగ్మెంట్లలో 5,500 కి.మీ మేర యాత్రలు నిర్వహించనున్నారు. 106 సమావేశాలు, 102 రోడ్ షోలు ఇతర కార్యక్రమాలు ఉంటాయి. మార్చి 2న ఇవి ముగియ నున్నాయి. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు కాంగ్రెస్ కుంభకోణాలు, భారాస ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తామని భాజపా నేతలు తెలిపారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ నినాదాలు మిన్నంటా యి. మోడీ నినాదాలు కూడా మిన్నంటాయి. ఇదిలావుంటే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు ఉండదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. ఈ కీలక సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుని పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తాయంటూ కొద్ది రోజులుగా ఓ ప్రచారం జోరుగా జరుగుతోంది. బీజేపీ, బీఆర్ఎస్‌లు ఈ పొత్తు ప్రచారానికి ఎంత గట్టిగా బ్రేకులు వేయాలని చూస్తున్నా అది ఆగడం లేదు. రెండు పార్టీలు ఈ వార్తలను కొట్టి పారేస్తున్నప్పటికీ అది ఇప్పటికే జనంలోకి బలంగా వెళ్లిపోయింది. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనన్న ప్రచారం, నినాదం ఆ రెండు పార్టీలను బాగా దెబ్బ తీసింది. ఇప్పుడు ఏకంగా పొత్తు వరకు ప్రచారం వెళ్లిపోవడంతో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో డ్యామేజ్ మరింత ఎక్కువగా ఉ ంటుందని బీఆర్ఎస్, బీజేపీ భయపడుతున్నాయి. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని బీజేపీ చాలా బలంగా చెబుతోంది. ఈ పొత్తుల ప్రచారానికి ఎలాగైనా ఫుల్‌స్టాప్ పెట్టాలని బీజేపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌తో పొత్తు వార్తలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇదంతా కుట్రపూరిత ప్రచారం అంటూ ఆయన ఆరోపించారు.

## జగజ్యోతి ఇంట్లో 65 లక్షల నగదు స్వాధీనం

### 4కిలోల బంగారు ఆభరణాల గుర్తింపు

### అరెస్ట్ చేసి జైలుకు తరలించిన అధికారులు

### సోదాలు కొనసాగుతున్నాయని ఎసిబి వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి20 : మాసబ్‌ట్యాంక్‌లోని ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా పని చేస్తున్న జగ జ్యోతిని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆమెను కోర్టులో ప్రవేశపెట్టారు. జగ జ్యోతి రూ.84 వేల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు సోమవారం దొరికిపోయిన సంగతి తెలిసిందే. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ జగజ్యోతి ఇంట్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇంట్లో ఎక్కడపడితే అక్కడ నగదు ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. అలా మొత్తం ఆమె ఇంట్లో రూ.65 లక్షల నగదుతో పాటు 4 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లుగా అధికారులు తెలిపారు. జ్యోతి ఇంట్లో ఇంకా సోదాలు కొనసాగుతున్నట్లు అధికారులు చెప్పారు. మాసబ్‌ట్యాంక్‌లోని ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ ఆఫీస్‌లో జగజ్యోతి ఇంచార్జి సూపరింటెండెంట్ గా పని చేస్తున్నారు. ఓ బిల్డింగ్ కాంట్రాక్టర్ నుంచి రూ.84 వేలు లంచం తీసుకుంటూ సోమవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. ఆమె లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అనంతరం పక్కా ప్రణాళికతో డబ్బు తీసుకుంటుండగా ఆమెను అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. అధికారులు పట్టుకున్న అనంతరం ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆమె కార్యాలయంతో పాటు ఇంట్లోనూ సోదాలు నిర్వహించారు. కొద్ది రోజుల క్రితమే నల్గొండ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన సంగతి తెలిసిందే. ఔషధాల టెండర్ కోసం వెంకన్న అనే వ్యాపారి నుంచి సూపరింటెండెంట్ లచ్చు నాయక్ డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా.. పక్కా ఎ÷-లాన్ తో వెంకన్న నుంచి లచ్చు నాయక్ ఆయన నివాసంలో డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వారం రోజుల క్రితం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్పేట తహసీల్దార్ ను సైతం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పట్టాదార్ పాస్ బుక్ జారీ చేసేందుకు ఓ వ్యక్తి నుంచి తహసీల్దార్ సత్యనారాయణ లంచం డిమాండ్ చేయగా.. బాధితుని ఫిర్యాదుతో పక్కా ప్రణాళికతో ఏసీబీ అధికారులు ఆ అధికారి పని పట్టారు. ఎమ్మార్వో డ్రైవర్ రూ.10 లక్షలు లంచం తీసుకుంటుండగా అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మార్వో తీసుకోమంటేనే తాను డబ్బు తీసుకున్నట్లు డ్రైవర్ అంగీకరించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు : పిడిఎస్‌యూ

రాజమహేంద్రవరం,ఫిబ్రవరి20 : రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనివర్శిటీలను భ్రష్టుపట్టించారని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు యు.గనిరాజు అన్నారు. కొంతమంది వైస్‌ఛాన్స్‌లర్లు వైసీపీ ఏజెంట్లుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. విద్యకు పెద్దపీట వేస్తున్నామని చెప్పి భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం పేరుతో విదేశీ యూనివర్శిటీలకు రెడ్‌కార్పెట్ పరుస్తూ దేశంలోని ప్రభుత్వ యూనివర్శి టీలను ధ్వంసం చేసే ఆలోచన చేస్తోందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు యు.గనిరాజు అన్నారు. ఉన్నత విద్యారంగాన్ని విదేశీ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మోదీ ప్రభు త్వం మాటల్లో స్వదేశీ విధానమని చెప్పుకుం టూ ఆచరణలో విదేశీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని విమర్శించారు. నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్యారంగాన్ని కాషాయీకరణ చేయడం తోపాటు విద్యను విదేశీ కార్పొరేట్‌శక్తులకు అప్పగిస్తున్నారని, దీన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

## బైక్ అదుపుతప్పి బస్సుకిందపడ్డ టెక్కీ మృతి

హైదరాబాద్,ఫిబ్రవరి20 : బైక్ అదుపు తప్పి ఆర్టీసీ బస్సు వెనక చక్రాల కింద పడి ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి చెందాడు. ఈ సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ, ఆటోనగర్‌కు చెందిన ఆకుల సాయి కృష్ణ(26) గచ్చిబౌలి జనార్దన్‌హిల్స్‌లోని సునీతా రెడ్డి లగ్జరీ మెన్స్ హాస్టల్‌లో ఉంటూ గచ్చిబౌలిలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. సోమవారం ఉ దయం అతను బైక్‌పై డీఎల్‌ఎఫ్ వైపు వెళు తుండగా, రాయదుర్గం నుంచి డీఎల్‌ఎఫ్ వైపు వస్తున్న హెచ్‌సీయూ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఓవర్‌టేక్ చేసే క్రమంలో బైక్ అదుపు తప్పి కింద్దపడ్డాడు. బస్సు వెనుక చక్రాలు అతడి తలమీదుగా వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉ స్మానియా ఆస్పత్రికి తరలించిన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సారెస్పీ ఆయకట్టును కాపాడుకోవాలి

- ఈ సీజన్ పంటలకుఅ వసరమైన మేర నీటి సరఫరా
- ప్రాజెక్ట్ అధికారులతో బాల్కొండ ఎమ్మెల్యే వేముల చర్చ



నిజామాబాద్,ఫిబ్రవరి20 : ఎస్ఆర్‌ఎస్పీ నుం చి ఎంఎండీ వరకున్న ఆయకట్టును కాపాడు కోవాల్సిన అవసరం ఉన్నదని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. అందువల్ల ఎస్ఆర్‌ఎస్పీలో ఉన్న నీటిని వరద కాలువ ద్వారా దిగువకు కేటాయింపునకు కన్న ఎక్కువ వెళ్లకుండా చూడాలని ఎస్ఆర్‌ఎస్పీ ఎస్ఈకి సూచించారు. బాల్కొండ నియోజక వర్గంలోని ఉప్లూర్ వరద కాలువ ద్వారా దిగువకు నీరు వెళ్తుండటంతో ఆయన ప్రాజెక్టు ఎస్ఈతో మాట్లాడారు. డ్యాంలో నీటి నిల్వ ఎంత ఉంది.. ఈ సీజన్‌లో పంటలకు ఎన్ని టీ ఎంసీలు అవసరమవుతాయని అడిగి తెలుసు కున్నారు. ఒకవేళ ప్రభుత్వం, అధికారులు నీటి విడుదల విషయంలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నా ఎస్ఆర్‌ఎస్పీ నుంచి మిడ్‌మానేరు డ్యామ్ వరకు ఉన్న ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కూడా కాపాడాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. వరద కాలువ ద్వారా ఎట్టి పరిస్థితుల్లో కిందికి కేటాయింపు కన్నా ఎక్కువ నీరు వదలొద్దని సూచించారు. అలాంటి నిర్ణయాలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని.. ప్రభుత్వం, ఇరిగే షన్ శాఖ అధికారులతో మా ట్లాడు తానని చెప్పారు. లేనట్ల యితే రైతుల పక్షాన పోరా డుతామని స్పష్టం చేశారు. నాగపూర్ వద్ద ఉన్న నాలుగు గేట్లలో వరద కాలువ ద్వారా నీటిని కిందికి వెళ్తున్నదని రైతులు చెప్పడంతో మరోసారి ఎస్ఈ మాట్లాడారు. వరద కాలువ ద్వారా నీరు వెళ్లడం లేదని మమ్మల్ని తప్పుదోవ పట్టించొదని, వెంటనే వరద కాలువ గేట్లను మూసి వేయిం చాలని ఆదేశించారు. అక్కడ గేట్లకు తేనెతుట్ట ఉండటంతో మూయలేకపో యామని అధికారి చెప్పడంతో అది చిన్న సమ స్య అని.. ఆ కారణంతో గేట్లు మూయకుండా నీరు దిగువకు వృధాగా పోనియ్యడం సబబు కాదన్నారు. అవసమైతే ప్రజల సహకారంతో తేనెతుట్టని తొలగించి వెంటనే నాగపూర్ వద్ద ఉన్న గేట్లను మూసివేయాలని సూచించారు.

## రైతులకు భారంగా కూలీ రేట్లు

### ఇతర రాష్ట్రాల కూలీల రాకతో పెరగిన ఖర్చు

### పెట్టుబడి పెరగడంతో ఆందోళనలో రైతు

ఖమ్మం,ఫిబ్రవరి20 : మిర్చి రైతులను కూలీల కొరత వేధిస్తోంది. ఓ వైపు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రాక ఆందోళనలు చెందుతుంటే పంట ఏరడానికి కూలీల సమస్య తీవ్రంగా మారింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత కొన్ని రోజులుగా మిర్చీ కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో స్థానికంగా కూలీలు దొరుకకపోవడంతో రైతులు ప్రత్యా మ్నాయ మార్గాలు వెతు కుతున్నారు. ఖర్చు భారమైనా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లి కూలీలను తీసుకొస్తున్నారు. వరంగల్, ఖమ్మం ఉమ్మడి రెండు జిల్లాలో ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలు సుమారు 25 వేల మందికి పైగానే పని చేస్తున్నారు. ఈ ఏడాది మిర్చీ పైరుపై వైరస్‌ల ప్రభావం ఎక్కువగా ఉండడంతో నివారణకోసం రైతులు భారీగా పెట్టుబడులు పెట్టారు. దాంతో సాగుకే ఖర్చు తడిసి మోపెడైంది. పంట బాగానే పండినా కూలీల కొరతతో సకాలంలో పంటను తీసుకోలేకపోతున్నారు. స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లి కూలీలను తీసుకొస్తున్నారు. మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ లకు చెందిన సుమారు వేల మంది కూలీలు మిర్చీ కోతలు చేపడుతున్నారు. తమ పంటను కోసి విక్రయిం చేందుకు తొందర పడుతున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066